

## గాంధీభవన్‌లో మహబూబ్ నగర్ జిల్లా స్థాయి సమీక్ష

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

హైదరాబాద్ లోని గాంధీభవన్ లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం మహబూబ్ నగర్ జిల్లాస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నూతన ఏఐసీసీ ఇంచార్జి మన్సూర్ అలీఖాన్ పాల్గొన్నారు. జిల్లాలో పార్టీ పరిస్థితులపై నాయకులతో అడిగి తెలుసుకున్నారు. పార్టీ బలోపేతం కోసం అనుసరిస్తున్న విధానాలపై నాయకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతంపై మన్సూర్ అలీఖాన్ జిల్లా నాయకులకు దిశానిర్దేశం చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో 'మూడు అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధిస్తామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి, ఇతర నాయకులు తెలిపారు. అనంతరం నూతన ఏఐసీసీ ఇంచార్జి మన్సూర్ అలీఖాన్ ను డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి, ఇతర నాయకులు ఘనంగా సన్మానం చేశారు.

## ముగిసిన ధ్రువీకరణ పత్రాల పరిశీలన

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాల ఎస్సై, కానిస్టేబుల్ స్థాయి పరీక్షలలో అర్హత సాధించిన అభ్యర్థుల ధృవీకరణ పత్రాల పరిశీలన శనివారంతో ముగిసినట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి కె. సృజన తెలిపారు. రెండు జిల్లాలకు సంబంధించి 4967 మంది అభ్యర్థులకు గాను 4405 మంది అభ్యర్థులు హాజరైనట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పరిశీలన కార్యక్రమం లో పాల్గొన్న కార్యాలయ సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సాయుధ దళ డిఎస్పీ ఇమ్మనీయోల్, కార్యాలయం ఏ. ఓ సతీష్ కుమార్, సూపరింటెండెంట్స్ నయీం, ఇంతియాజ్ సిబ్బంది, ఐ.టి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూసార పరీక్షలేవి ?

- తగ్గిన సేంద్రియ ఎరువుల వాడకం



నవతెలంగాణ - వీపనగండ్ల

మండలంలో మూడేళ్లుగా భూసార పరీక్షలు చేయడం లేదు రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి క్లస్టర్ పరిధిలో ప్రభుత్వం భూసార కిట్లులు అందించినప్పటికీ కెమికల్స్ సరఫరా చేయకపోవడంతో పరీక్షలు నిర్వహించలేదు గతంలో కొంత అధికారులకు టార్గెట్ విధించడంతో 2018 ,19 లో కొంత మేరకు భూసార పరీక్షలు చేశారు దీంతో రైతులు మోస పద్ధతిలోనే పంటలు సాగు చేస్తున్నారు ఈ పద్ధతిలో సాగు చేస్తే పంటలు చీడ పీడల బారినపడి పంటల దిగుబడులు తగ్గుతున్నాయి కనీసం పంటల సాగు ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించే అధికారులు లేకుండా పోయారు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించడంలో సిబ్బంది విఫలమయ్యారని రైతు సంఘాలు విమర్శలు చేస్తున్నాయి వ్యవసాయం దండుగ కాదు పండుగ చేస్తామని లకులు అధికారులు ఆ దిశగా చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు మోస పద్ధతిన సాగుకు స్వస్తి చెప్పి ఆధునిక వ్యవసాయం వైపు రైతులకు మళ్లించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం దూర దృష్టితో ఆలోచించి 2018, 2019లో క్లస్టర్ గా ఏర్పాటుచేసి మండలంలోని వీపనగండ్ల మండలంలో కొన్ని గ్రామాలలో కొంతమంది రైతులు భూసార పరీక్షలు ఏ ఈ ఓ ల చేత చేయడం జరిగింది అప్పటినుండి నేటి వరకు ఈ గ్రామంలో భూసార పరీక్షలు చేయలేదని రైతులు పేర్కొంటున్నారు భూమిలో ప్రధాన పోషక విలువలు నత్రజని పొటాషియం ,బాస్వరం సామర్థ్యం పరీక్షలు నిర్వహించేందుకు కెమికల్ తో పాటు జిల్లాడ ఇతర పరికరాలు పంపిణీ చేయడం లేదని అధికారులు పేర్కొంటున్నారు గతంలో భూసార పరీక్షల నిర్వాహనకు కెమికల్స్ సరఫరా చేసేది 2021 నుంచి కెమికల్స్ సరఫరా చేయడం లేదు దీంతో ఏ ఈ ఓ లు కూడా పరీక్షలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం జరుగుతుంది ఎవరైనా రైతులు భూసార పరీక్ష చేయమని అడిగితే నీ పొలంలో మీరు మట్టిని తీసుకొచ్చి తమకు ఇస్తే మేము వనపర్తి లేదా జడ్చర్లకు పంపి వివరాలు తెలియజేస్తామని చెప్పడం జరుగుతుందని రైతులు పేర్కొంటున్నారు. భూసార పరీక్షలు చేయకపోవడంతో భూమిలోని పోషక విలువలు పి హెచ్ సి, ఈసీ విలువలు విలువలు తెలియడం లేదు దీంతో ఏ పంట వెయ్యాలో ఏ పంట వేస్తే ఎంత మోతాదులో ఎరువులు వేయాలో తెలియక రైతులు ఇష్టానుసారంగా ఎరువులు, పురుగుమందులు వేస్తున్నారు దీంతో భూమిలోని పోషకాలు లేకుండా పోయి పంట దిగుబడులు గణనీయంగా తగ్గుతున్నాయి మండలంలో ఆయా గ్రామాలలో రైతులు ముఖ్యంగా వరి పంట, మినుములు, పెసల్లు, మిరప, పలు రకాల పంటలు వేరుశనగ, మామిడి తోటలు పండ్ల తోటలు సుమారు 30 వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు దిగుబడులు అధికంగా రావాలనే ఉద్దేశంతో అధిక ఎరువులు రైతులు వాడుతున్నారు. పంట మార్పిడి విధానం చేయకపోవడంతో పెట్టుబడులు పెరిగి దిగుబడులు తగ్గుతున్నాయి దిగుబడులు రాక కొంతమంది రైతులు మామిడి తోటలను కొట్టివేయడం జరుగుతుంది అదేవిధంగా వరి పంటలో కూడా పెట్టుబడుల ఖర్చులు పెరిగి గిట్టుబాటు కావడంలేదని కొంతమంది రైతులు వ్యవసాయం చేయాలంటే ఆందోళన చెందుతున్నారు భూసార పరీక్షలు ఏ పంటలు సాగు చేయాలో తగు సూచనలు సలహాలు అలానే రైతులు కోరుతున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ఉండే అధికారులకు భూసార పరీక్షల కిట్లు సామాగ్రి కెమికల్స్ అందజేసి రైతులకు భూసార పరీక్షలు చేసి పంటల దిగుబడి పెంచేందుకు కృషి చేయాలని రైతులు కోరున్నారు

**ముస పద్ధతిలో వ్యవసాయం**




మూస పద్ధతిలో వ్యవసాయం చేయడం వల్ల పంటల పెట్టుబడి పెరిగి దిగుబడి రాక అప్పులపాలు అవుతున్నాం భూసార పరీక్షలు చేసుకోవాలంటే మట్టిని పొలంలో ఏ విధంగా తీయాలో అధికారులు అవగాహన కల్పించాలి.

ఈశ్వరయ్య రైతు. గోవర్ధనగిరి

**భూమిలో ప్రధాన పోషక విలువలు నత్రజని పొటాషియం,బాస్వరం సామర్థ్యం పరీక్షలు నిర్వహించేందుకు కెమికల్ తో పాటు జిల్లా ఇతర పరికరాలు పంపిణీ చేయడం లేదని అధికారులు పేర్కొంటున్నారు. గతంలో భూసార పరీక్షల నిర్వాహణకు కెమికల్స్ సరఫరా చేసేది 2021 నుంచి కెమికల్స్ సరఫరా చేయడం లేదు దీంతో ఏఈఓలు కూడా పరీక్షలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం జరుగుతుంది. ఎవరైనా రైతులు భూసార పరీక్ష చేయమని అడిగితే నీ పొలంలో మీరు మట్టిని తీసుకొచ్చి తమకు ఇస్తే మేము వనపర్తి లేదా జడ్చర్లకు పంపి వివరాలు తెలియజేస్తామని చెప్పడం జరుగుతుందని రైతులు తెలిపారు.**

**రైతు వేదికల్లో భూసార పరీక్షల కి ట్లు ఏర్పాటు చేయాలి**



క్లస్టర్ గ్రామాలలో ఉండే రైతు వేదికల్లో భూసార పరీక్షల కిట్లు , కెమికల్స్ ఇతర సామాగ్రి ఏర్పాటు చేసి మట్టి నమూనా భూసార పరీక్షలు చేసి పంటల దిగుబడి పెంచాలి. ఆ దిశగా జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలి.

. ఎం, కృష్ణయ్య,
మండల రైతు సంఘం అధ్యక్షులు

**గతంలో చేశాం. ప్రస్తుతం పరీక్షలు చేయడం లేదు.**



గతంలో మట్టిన మండల సేకరించి జిల్లా కేంద్రాలకు పంపించడం జరిగిందని ప్రస్తుతం పరీక్షలు చేయడం లేదన్నారు మట్టి నమూనాలను జడ్చర్లకు పంపే వాళ్ళమని ప్రస్తుతం నాగవరం దగ్గర మట్టి నమూనా పరీక్షలు నిర్వహించేందుక కార్యాలయం ఏర్పాటు చేయడం జరుగుతుందని కొన్ని నెలల్లో అయితే సమస్య తీరుతుందని అక్కడే భూసార పరీక్ష చేసుకునేందుకు వీలు కలుగుతుందన్నారు ప్రతి గ్రామంలో రైతులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పించడం జరుగుతుంది రైతులు ముందుకు రావడం లేదు.

దా కేశ్వర్ గౌడ్ మండల వ్యవసాయ శాఖ అధికారి.

## ఫీజులు ' వసూలు'

- చదువుల పైన పేరెంట్స్ నడ్డి విరుస్తున్న ప్రైవేట్ పాఠశాలలు.
- నర్సరీకే రూ. 16,000.
- పాఠశాలకు ఆటస్థలం లేని వైనం
- పట్టించుకొని పాలకులు



నవతెలంగాణ - బాలానగర్

**ప్రైవేటు పాఠశాలలు తెరిచి పది రోజులు గడుస్తున్నప్పటికీ అడ్మిషన్ల కోసం ప్రైవేటు పాఠశాలలను ఆశ్రయిస్తుంటే ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం నర్సరీకే ఒక్కొక్కరి వద్ద 16 వేల రూపాయలు వసూలు చేస్తున్నారు.**

బాలానగర్ మండలంలో మాంటిస్సోరి ,గీతాంజలి.ప్రేమ్ నారాయణ పలు ప్రైవేట్ పాఠశాలలలో ఫీజులను దండిగా వసూలు చేస్తున్న సంఘటన పేరెంట్స్ ద్వారా తెలిసింది. విద్యాబుద్ధులు సక్రమంగా చెబుతారని పాఠశాలల నుండి ఊరి వద్ద ఊర పిల్లలను తీసుకువెళ్లి తీసుకు వస్తారని నమ్మకంతో ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయిస్తే పేరెంట్స్ నడ్డి విడుస్తున్నట్లు శనివారం కొంతమంది పేరెంట్స్ తెలిపారు.

## జులై 6న గ్రామపంచాయతీ వర్కర్ల సమ్మె



**మహబూబ్‌నగర్ :** గ్రామ పంచాయితీ కార్మికుల వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. శనివారం మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని కోటకద్ర, పోతనపల్లి ,రామచంద్రాపూర్, మాచిన్నపల్లి ,మణికొండ చౌదర్పల్లి బొక్కలోని పల్లి గ్రామాలలో గ్రామాల సర్పంచులకు, కార్యదర్శిలను కలిసి సమ్మె నోటీసులు అందజేశారు. జేఏసీ జిల్లా కన్వీనర్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు పిఆర్సి జీవో ప్రకారంగా 19వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కేవలం అతి తక్కువ వేతనాలు 9500 ఇస్తూ ప్రభుత్వం కార్మికులను మోసం చేస్తుందని, మల్టీపర్పస్ విధానం రద్దుచేసి 60 నెంబర్ జీవోను సవరించాలని కార్మికులందరికీ పిఎఫ్ ,ఈఎస్ఐ ,గ్రాటిటీ పెన్షన్స్ ప్రమాద బీమా 10 లక్షలు సౌకర్యాలు కల్పించాలన్నారు. కనీస వేతనాలు అమలుపరుస్తూ, ఉద్యోగ భద్రత కల్పించాలని జేఏసీ ఆధ్వర్యంలో జులై 6 నుంచి గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె చేయబోతున్నారని గుర్తు చేశారు. ఈ సమ్మెకు సర్పంచులు సెక్రెటరీలు ఎంపీటీసీలు జడ్పీటీసీలు అందరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందులో మండల గ్రామ పంచాయతీల నాయకులు పాండు, రాములు గౌడ్ ,జరీనా బేగం, కొండప్ప ,బాలనాగయ్య వీరన్న ,రాజప్ప ,నాగరాజు, చెన్నప్ప ,తదితరులు వివిధ గ్రామపంచాయతీలో నోటీసులు అందజేశారు సమ్మె సంపూర్ణంగా జరగడానికి 26వ తేదీ సోమవారం రోజు మండల కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని గ్రామపంచాయతీ సిబ్బంది అందరూ ఈ ధర్నా కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

**మిడ్జిల్ :** జులై 6 నుంచి నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ వర్కర్ల సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కురుమూర్తి తెలిపారు. శనివారం తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ, జేఏసీ ఆధ్వర్యంలో మిడ్జిల్ మండల ఎంపీడీవో సాయి లక్ష్మి, ఎంపీ ఓ అను రాధకు, బోయిన్ పల్లి సర్పంచ్ నారాయణ రెడ్డికి, వాడ్యాల సర్పంచ్ మంగమ్మకు మిడ్జిల్ పంచాయతీ కార్యదర్శి సాయన్నకు సమ్మె నోటీసులు పంచాయతీ వర్కర్లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కురుమూర్తి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులపై వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు.పియార్సీ ప్రకారం గ్రామపంచాయతీ వర్కర్‌కు ఒక్కొక్కరికి రూ. 19 వేలు జీతం చెల్లించాలని తెలిపారు. జీవో నెంబర్ 51 నీ సవరించి, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకటయ్య, సాయి ,నర్సింలు, మల్లేష్, బాలస్వామి,అచ్చులయ్య,బాలయ్య, జంగయ్య, శంకరమ్మ, శంకర్, యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్సీఆర్టీ అధికారులపై చర్యలు తీసుకోవాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పదవ తరగతి సాంఘిక శాస్త్రంలో ని రాజ్యాంగ పీఠికలో సోషలిస్టు సెక్యులర్ పదాలను తొలగించిన ఎన్సీఆర్టీ అధికారులపై చట్టబద్ధమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా అధ్యక్షులు బండి రవి కాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజ్యాంగం యొక్క మూల సూత్రాలను ప్రతిబింబించే సోషలిస్టు సెక్యులర్ పదాలను తొలగించడం రాజ్యాంగాన్ని అవమానించడమే అగ్రవర్ణ ప్రభుత్వాలు చాప కింద నీరులా రాజ్యాంగాన్ని విడతలవారీగా రద్దుచేసే కుట్ర జరుగుతుందని తెలిపారు. . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం యొక్క ఔన్నత్యాన్ని గొప్పతనాన్ని ఈ మధ్యకాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్కువ చేసే విధంగా ప్రవర్తిస్తున్నాయని తెలిపారు. వెంటనే సోషలిస్టు సెక్యులర్ పదాలను చేర్చాలని లేనట్లయితే ఎస్సీ, ఎస్టీ,బీసీ ఉపాధ్యాయుల ప్రతిఘటనను ప్రభుత్వం ఎదురుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి : తహసీల్దార్



నవతెలంగాణ- బాలానగర్

రానున్న అసెంబ్లీ ఎన్నికలకు ఇంటింటా సర్వే పకడ్బందీగా నిర్వహి ంచాలని శనివారం బాలానగర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బిఎల్ఓలకు తహసీల్దార్ శ్రీనివాస్ సూచించారు. చని పోయిన వారి పేర్లను తొలగి ంచాలని ఓటరుకు అర్హులైన వారిని పేరు నమోదు చేసి సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ కాశిరెడ్డి దేవేందర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి తోపాటు బిఎల్వోలు హాజరయ్యారు.

## యూనివర్సిటీ ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గతంలో హామీ ఇచ్చిన విధంగా రాష్ట్రంలో ఉన్న 12 విశ్వ విద్యాలయంలో పనిచేస్తున్న 1335 మంది కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను వెంటనే క్రమబద్ధీ కరించాలని పాలమూరు యూని వర్సిటీ పీజీ సెంటర్ గద్వాల ఒప్పంద అధ్యాపకులు డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించారని, అదేవిధంగా పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఏలను కూడా రెగ్యులర్ చేశారన్నారు. అదేవిధంగా విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్ లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు మధ్యాహ్న భోజన విరామ సమయంలో పీజీ కళాశాల ముందు నిరసన వ్యక్తం చేశారు కార్యక్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయం అధ్యాపక ఐక్య కార్యాచరణ అధ్యక్షులు వంగరి భూమయ్య, అర్జున్ కుమార్, మంగళగిరి శ్రీనివాసులు, మహేందర్, గణేష్, గోపీనాథ్ రాథోడ్, రవికుమార్, రంగారెడ్డి, దేవరాజులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి 15 లక్షలు ఇవ్వాలి

నవతెలంగాణ - ఉండవల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి పథకంతో ఇంటి నిర్మాణం కోసం 15 లక్షల రూపాయలు ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు అన్నారు. శనివారం మానవపాడు మండల పరిధిలోని అమరాయి గ్రామంలో ఇల్లు స్థలాలు లేని వారి కోసం సర్వే చేశారు. ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సాయం మూడు లక్షలు ఏ పార్టీకి సరిపోదని గూడు లేని నిరుపేదల గోడు తీరదని ప్రభుత్వం వెంటనే గృహలక్ష్మికి పథకం ద్వారా 15 లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మండలంలోని ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వం ఐదు ఎకరాల భూమిని కొనుగోలు చేసిందని స్థలాలు లేని వారికి వెంటనే 125 గజాల చొప్పున పంపిణీ చేయాలని వారు కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వాన్ని గుర్తించి ఇంట్లో ఇల్లు స్థలాలు లేని వారికి ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రాజు, మాలిక్, రఫిక్ ,రాజాకు, మదన్మోహన్ ,పరుశరాముడు మద్దిలేటి, పాల్గొన్నారు.



## పాలమూరు ప్రాజెక్టుతో మండు వేసవిలోనూ సాగునీటి గళగళలు

- మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ - మహబూబ్ నగర్

త్వరలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి కోటకదిర సహా ఈ ప్రాంతంలోని ప్రతి ఎకరాకు పుష్కలంగా సాగు నీటిని అందిస్తామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. జిల్లా అంతా వేసవి కాలంలోనూ సాగునీటి గళగళలు వినిపించేలా చేస్తామని ఆయన పేర్కొన్నారు. శనివారం మహబూబ్ నగర్ రూరల్ మండలం కోటకదిర గ్రామంలో నూతనంగా నిర్మించిన కోట మైసమ్మ, రేణుక ఎల్లమ్మ దేవాలయాల ప్రారంభోత్సవం, విగ్రహాల ప్రతిష్టాపన మరియు బొడ్రాయి పున:ప్రతిష్ట కార్యక్రమాలకు మంత్రి సతీసమేతంగా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట గ్రామ పొలిమేర నుంచి మంత్రి దంపతులను గ్రామస్తులు భారీ ఊరేగింపుగా స్వాగతం పలికారు. కోట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి బోనాలతో బొడ్రాయి వరకు సాగిన ఊరేగింపులో పాల్గొన్నారు. బొడ్రాయి ప్రతిష్టాపన అనంతరం రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారిలతో కలిసి కొద్దిసేపు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు... ఒకప్పుడు గ్రామంలో ఉపాధి అవకాశాలు లేక అనేక మంది వలసలు వెళ్లేవారని, తెలంగాణ ఏర్పడిన తర్వాత వలసలు వెళ్లిన వారంతా తిరిగి వచ్చారని తెలిపారు. గ్రామాలు కళకళలాడుతున్నాయన్నారు. తాగునీటికి ఇబ్బందులు పడిన దుస్థితి నుంచి నేడు శ్రీశైలం నుంచి కృష్ణానదిని తీసుకువచ్చి శుద్ధమైన మిషన్ భగీరథ జలాలను అందిస్తున్నామన్నారు. మన్యంకొండ దేవాలయం వద్ద ఒకప్పుడు కనీస వసతులు ఉండేవి కాదని ఇప్పుడు అద్భుతంగా తీర్చిదిద్దామన్నారు. త్వరలో రోప్ వే, హరిత హోటల్, ఏసీ కళ్యాణ మండపం అందుబాటులోకి వస్తాయన్నారు. సమీపంలోని హైవే పక్కన నిర్మించిన రెండు పడకల గదులను త్వరలోనే లబ్ధిదారులకు అందిస్తామన్నారు. మౌలిక వసతులు, అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం వల్ల భూముల విలువలు అమాంతం పెరిగాయని తెలిపారు. కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, సర్పంచ్ రమ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహులు మండల కో ఆప్షన్ సభ్యుడు మస్తాన్ మన్యంకొండ దేవాలయం ట్రస్ట్ బోర్డు సభ్యుడు రాజేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్నికలల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**మహబూబ్ నగర్ :** కేంద్రంలో ప్రజాసంఘాల పోరాట వేదిక సీఐటీయూ, ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. శనివారం ఆదర్శనగర్ లక్ష్మీ నగర్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ నాయకుడు జి రాజ్ కుమార్, ఐద్వా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. టౌన్ కేంద్రంలో సర్వే నిర్వహిస్తా ఉన్నామని నిన్నగాక మొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చినటువంటి ప్రకటన ద్వారా చాలామంది అరతని కోల్పోతున్నారు అన్నారు ఏ రోజు కూడా (ఫుడ్ సెక్యూరిటీ కార్డ్) ఇచ్చిన పాపాన పోలేదన్నారు రేషన్ కార్డును అనుసం ధానంగా దీని ద్వారా చాలామంది నిరుపేదలైనటువంటి ప్రజలు సొంత ఇల్లు నిర్మాణం చేసుకోవాలనే కలను కోల్పోతున్నారన్నారు, భార్య పైన స్థానికంగా ఆధార్ కార్డు రేషన్ కార్డు ఉంటేనే అర్హతన నిబంధనలు పెట్టడం చాలామందిని ఇల్లు కట్టుకునే యోగ్యతను కోల్పోయేటట్లు చేశారని మండిపడ్డారు, కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పేదలకు ఇవ్వాలి, గతంలో పట్టా పొందిన పేదవాళ్లకు ఇండ్ల జాగ సరిహద్దులను నిర్ణయించి భూమిని అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈనెల 26న నిర్వనిర్వహిస్తామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ వరదగాలన్న, ఐద్వా సంఘం జిల్లా నాయకురాలు అనురాధ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

**జడ్చర్ల :** మండలంలోని ప్రజా సమస్యలపై నిలదీసేందుకు పరిష్కరించేందుకే సోమవారం జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు అన్నారు. శనివారం మండలం లోని కిష్టం పల్లి. నాగసాల. చర్లపల్లి. తంగెళ్లపల్లి. మల్లె బోయినపల్లి. జడ్చర్ల పాత బజార్. నల్ల గుంట.



సంజీవయ్య కాలనీ ప్రాంతాలలో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుండి ప్రజా సమస్యలను సర్వే నిర్వహించడం జరుగుతుంది అన్నారు.నేటికీ 9 సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవ సంవత్సరం దశాబ్ది ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్న రాష్ట్ర టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో పట్టణాల్లో ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ఉత్సవాలను జరిపేందుకు ప్రజాధనాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రజల జీవితాలతో ఎన్నికల లబ్ధి కోసం చెలగాటం ఆడుతుందని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి. సత్తయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పి సాయిలు. శివకుమార్. ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాడి కౌశిక్ రెడ్డి ఉండాల్సింది జైల్లో.. శాసనసభలో కాదు

- ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం
- ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం నాయకులు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ముదిరాజ్ జర్నలిస్టును కులం పేరుతో దూషించిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఉండాల్సిన జైల్లో శాసనసభలో కాదని ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు చింతకాయల వెంకటేష్ అన్నారు. శనివారం తెలంగాణ చౌరస్తాలో అతని దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ పీసీసీ ఉపాధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ తెలుగుదేశం పార్టీ పార్లమెంటు కన్వీనర్ మెట్టుగాడి శ్రీనివాస్ మద్దతుగా ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 24 గంటల్లో ముదిరాజులకు క్షమాపణ చెప్పకపోతే తడాఖా చూపిస్తామని వారు హెచ్చరించారు. కేసీఆర్ ప్రభుత్వంలో అందరూ తెలంగాణ ఉద్యమ ద్రోహులను పదవులు ఇవ్వడం ఇవ్వడం వాళ్ళని సమాజం మేలుకోరి పనిచేసే జర్నలిస్టులపై ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని వారు తెలిపారు. తక్షణమే తెలంగాణ



ప్రభుత్వం పాడి కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలి వారు డిమాండ్ చేశారు. సుమోటో కేసుగా నమోదు చేసి జైలుకు అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జిఎస్ఆర్ టీవీ కెమెరామెన్ అజయ్ ముదిరాజ్ ను అక్రమంగా కిడ్నాప్ చేసి కొడుతూ,బూతు మాటలు తిడుతూ హింసించి, దాడికి పాల్పడడమే కాకుండా సభ్య సమాజం తలదించుకునేలా ముదిరాజ్ కులాన్ని దుర్భాషలాడిన ఎమ్మెల్సీ పాడే కౌశిక్ రెడ్డి ఉండాల్సింది శాసనమండల్లో కాదని జైల్లో పెట్టాలని పలువురు డిమాండ్ చేశారు. మా యువ జర్నలిస్ట్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని,లేనిచో కౌశిక్ రెడ్డికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. బాధ్యత గల పదవిలో ఉండి ఒక వీడియో జర్నలిస్టును కిడ్నాప్ చేసి అతని హింసించడం కులాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడడం సబబు కాదని అన్నారు. అనేక సందర్భాల్లో రౌడీలా వ్యవహరించిన కౌశిక్ రెడ్డిని వెంటనే ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఎస్పీకి ఫిర్యాదు చేశారు. జిల్లా కార్యదర్శి ఆశన్న, మోహన్ దాస్, జనార్దన్ వివిధ మండలాల నుంచి వచ్చిన ముదిరాజ్ జర్నలిస్టు నాయకులు జర్నలిస్ట్ సంఘాల నేతలు మేధావులు పాల్గొన్నారు

**ఊట్కూర్ :** ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు మండల కేంద్రమైన అంబేద్కర్ చౌరస్తా దగ్గర శనివారం ముదిరాజ్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరాసన వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ ఐక్యవేదిక నాయకులు భాస్కర్, హనుమంతు, భరత్, వెంకటస్వామి ,వెంకటప్ప, వసంత్ కుమార్ పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**రాజాపూర్ :** రాజాపూర్ మండలంలోని ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చెన్నవేల్లి రాములు(60) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని యువసేన సభ్యులు బిఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డికి తెలిపారు. వెంటనే స్పందించి వారి మృతి ప్రగాఢ సంతాపం ప్రకటించి అంత్యక్రియల ఖర్చులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంటయ్య, ఎంపీటీసీ శేఖర్ గౌడ్, కో ఆప్షన్ నారాయణ గౌడ్, ఆశన్న, కటికే చంద్రోజీ, చెన్నవేల్లి శేఖర్, పాలమాకుల బాలయ్య, చెన్నవేల్లి రవి, చెన్నవేల్లి జంగయ్య, బాల్ చెన్నయ్య, టంకారి జంగయ్య, చెన్నవేల్లి రాజు గ్రామస్తులు, నాయకులు, పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహరీ గోడ నిర్మించాలి



**బాలానగర్ :** పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని విద్యార్థులు తెలిపారు. బాలా నగర్ మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు కలర్ పూర్తి అయినట్లు పెర్కొన్నారు. పాఠశాలకు డ్రాయింగ్ హాల్ నిర్మించడానికి కాంట్రాక్టర్ ముందుకు వచ్చాడు తప్ప అసంపూర్తిగా వదిలేశాడని ఆయన అన్నారు.వాష్ బేస్ రూములు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. పాఠశాల ప్రహరీ గోడ లేక అనేక ఇబ్బందులు పడుతున్నామన్నామన్నారు. అనంతరం హెడ్మాస్టర్ అయ్యప్ప రెడ్డి నవ తెలంగాణతో శనివారం మాట్లాడుతూ అదనపు కాంట్రాక్టర్ కోసం వెతుకుతున్నట్లు విద్యా కమిటీ చైర్మన్ గూడంగా సమాచారం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ ముందుకు వచ్చి ప్రహరీ గోడ భోజనశాల వాష్ బేస్ రూములను నిర్మించడానికి ముందుకు వస్తే పని అప్పచెప్తామని పాఠశాల తెలిపారు.

## జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్‌గా ఏకగ్రీవం

నవతెలంగాణ -ధన్వాడ

నిన్న జరిగిన జిల్లా మత్స్య శాఖ అధికారి రానా ప్రతాప్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వము మత్స్య శాఖ, నూతన నారాయణ పేట జిల్లా మత్స్య సహకార సంఘం రిజిస్ట్రేషన్ కొరకు ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం లో మత్స్య సహకార సంఘం సభ్యులు శ్రీ నీరటి నర్సిములు నాయుడు ముదిరాజ్‌ని జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గుడ్లపల్లి శ్రీనివాస్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు పెద్ద విజయ్ కుమార్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ నారాయణపేట జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజ్,ఈదప్ప, కాకర్ల భీమయ్య, జులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్‌కి హర్షం**

ధన్వాడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు సంద బాల బాల్ నర్సిములు ముదిరాజ్, కార్యదర్శి శ్రీ.గుండ్లకుంట నర్సిములు ముదిరాజ్, డైరెక్టర్లు.ఆనంద్ ముదిరాజ్ , శ్రీ గువలపల్లి బాలస్వామి నీరటి. అశోక్ ముదిరాజ్, బుడిది శ్రీనివాసులు ముదిరాజ్, మనెమ్మ ముదిరాజ్, రాములమ్మ , నీరటి రామచంద్రయ్య ముదిరాజ్, జీ వెంకటప్ప ముదిరాజ్,నీరటి నారాయణ ముదిరాజ్, ములింటి రామాంజనేయులు ముదిరాజ్ ,టప్ప భాస్కర్ ముదిరాజ్ , ముత్యం రాములు ముదిరాజ్, బాబు ముదిరాజ్,భీం షేన్ ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, భగవంతు ముదిరాజ్, హన్మంతు ముదిరాజ్, రాజు ముదిరాజ్, తదితరులు జిల్లా డైరెక్టర్ గారికి హర్షం వ్యక్తం చేశారు.

## వనపర్తి నియోజకవర్గం, ఎల్‌డిఎంగా డాక్టర్ గోదల బీరయ్య యాదవ్



వీపనగండ్ల : నాగర్ కర్నూల్ పార్లమెంటరీ లోని నియోజకవర్గం బూతు లెవెల్ తాలూకా స్థాయి నుంచి జిల్లా స్థాయి విభాగాల్లో పార్టీని బలోపేతం చేయడం కోసం మరియు ఎస్సీ సెలెక్టెడ్ పార్లమెంట్ పరిధిలోని జనరల్ నియోజకవర్గంలో క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడం కోసం వనపర్తి నియోజకవర్గ లీడర్ షిప్ డెవలప్మెంట్ మేనేజ్మెంట్ ఎల్డీఎంగా వీపనగండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోదల బీరయ్య యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ అంటే బలహీన వర్గాల పార్టీ అని పార్టీలో నిరంతరం కష్టపడి పనిచేసిన వారికి ఎప్పటి కైనా పై స్థాయిలో గుర్తింపు ఉంటుందానడానికి ఇదే నిదర్శనమన్నారు. నాకు అవకాశం ఇచ్చినటువంటి రాజేష్ లియోతియా ఏఐసీసీ ఎస్సీ మెంట్ చైర్మన్‌కి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పార్లమెంటు సభ్యులు ఎనుమల, రేవంత్ రెడ్డికి నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ సీనియర్ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవికి, ఏఐసిసి కార్యదర్శి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మాజీ మంత్రివర్యులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష్ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రిపోర్టర్‌ను నాయకులు పరామర్శ

నవతెలంగాణ- మిడ్జిల్

గత కొద్ది రోజుల క్రితం మిడ్జిల్ మండలానికి సంబంధించిన నవ తెలంగాణ రిపోర్టర్ రాజేష్ కుమార్ రు తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ టైగర్ జంగయ్య మాదిగ మరియు వార్డు మెంబర్ గోపాల్,రిపోర్టర్ కేశవ్, మిడ్జిల్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు మంద భీమ్ రాజ్, మిడ్జిల్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ,పార్టీ యువ నాయకులు బరిగేల సురేష్, శనివారం ఆయన స్వగ్రాంలో పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని ఇచ్చారు.

# పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

- ప్రతి లబ్ధిదారుడికి 15 లక్షలు ఇవ్వాలి
- తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు
- ఇండ్లు ఇండ్ల స్థలాల కోసం భారీ ర్యాలీ, ధర్నా



నవతెలంగాణ - కొత్తకోట

రాష్ట్ర ప్రభుత్వము పేదలందరికీ ఇంటి స్థలాలు కేటాయించి పేదలందరికీ ఇండ్లు నిర్మించాలని లేదంటే ప్రభుత్వ స్థలాల్లో పేదలచే గుడిసెలు వేస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బర్ హెచ్చరించారు. శనివారం తెలంగాణ ప్రజాసంఘాల పోరాటాల వేదిక ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన ధర్నాకు ఆయన హాజరై ప్రసంగించారు. దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్ల అవుతున్న పేదవాడికి సొంత ఇల్లు లేకపోవడం పేద ప్రజల పై పాలకుల విధానాలు స్పష్టమవుతున్నాయి ఆయన ఆరోపించారు. ఉండడానికి ఇల్లు లేక చేసుకోవడానికి చేతినిండా పనులు దొరక్క అద్దె ఇళ్లలో పూరి గుడిసెల్లో ఉంటూ అనేక అవమానాలు భరిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలం ఉన్నవాళ్లకు ఇల్లు కట్టుకోవడానికి మూడు లక్షలు ఆర్థిక సాయం చేస్తామని గృహలక్ష్మి పథకాన్ని వాటిని ఐదు లక్షలకు పెంచి అర్హులైన పేదలందరికీ వర్తింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేని పేదలకు స్థలం కేటాయించి నిర్మాణానికి 15 లక్షలు విడుదల చేయాలని కోరారు. కొత్తకోటలో ప్రభుత్వ స్థలాలు ఉన్నాయని కుమ్మరి కుంటలో మూడెకరాల 20 కుంటలు బ్రహ్మంగారి గుడి దగ్గర 5 ఎకరాలు భూమి ఉందని మిగతా ప్రాంతంలో ప్రభుత్వఖాళీ స్థలాలు ఉన్నాయని అందులో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి పేదలకు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బీడీ కార్మికులకు కేటాయించిన భూమిలో ప్రతి ఒక్కరికి ఇండ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు ప్రభుత్వము తక్షణమే పేదలను గుర్తించి ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తహసీల్దార్ బాల్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, అనంతమ్మ, జయలక్ష్మి, సువర్ణ, వరమ్మ, మల్లేష్, బుడ్డన్న, చిన్న నాగన్న, గట్టన్నా, రసీదు, కరీం, మసీద్, జితేందర్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి: రాష్ట్రంలో నిరుపేదలైన ఇల్లు లేని ప్రతి లబ్ధిదారుడికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 15 లక్షలు చెల్లించి నివాస గృహాలను ఏర్పాటు చేసుకునేలా ఆర్థిక ప్రోత్సాహం అందించాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ నుంచి వనపర్తి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం దగ్గర ధర్నా చేశారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ నాగరాజుకు వినతిపత్రం, వ్యక్తిగత దరఖాస్తులను అందజేశారు. పేదలందరికీ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి విచారణ జరిపి 2008 అక్టోబర్లో ఇచ్చిన ఇండ్ల స్థలాల పట్టాదారులకు స్థలం చూసి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద పది లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద ఐదు లక్షలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పుట్ట ఆంజనేయులు ప్రసంగిస్తూ వనపర్తి పట్టణంలో పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ,ఇంటి స్థలం ఉన్న వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 15 లక్షలు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని ఇంటి స్థలం ఇచ్చి 15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని సర్వే నెంబరు 974 లో పీర్లగుట్ట, మబ్బుగుట్ట, అప్పాయిపల్లి శివారు సర్వే నెంబరు 143, 145 లలో 2007 -08 లో వామపక్షాల పోరాట ఫలితంగా 685 మందికి ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చారని, వారికి స్థలాలు చూపలేదని ఇప్పటికైనా సర్వే చేయించి హద్దులు చూపించాలని, ఇంటి నిర్మాణానికి 15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చిట్యాల రోడ్డులో గతంలో పేదలకు ఇళ్లస్థలాలు పట్టాలిచ్చారని, అదే స్థలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారని అట్టివారికి ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాబట్టి వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. పీర్లగుట్ట లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, అప్పయ్యపల్లి శివారులో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఖాళీగా ఉన్న వాటిని ఈ






పట్టాదారులకు అర్హులైన పేదలకు అప్పగించాలన్నారు. మబ్బుగుట్టలో చదరం చేయించి వసతులు కల్పించి ఇంటి నిర్మాణం కోసం 15 లక్షలు ఇవ్వాలన్నారు. శాంతినగర్ కాలనీ ఎనిమిదో వార్డులో పేదలు 15 ఏండ్లు గా ఇండ్లు నిర్మించుకొని ఉన్నారు .కొందరికి పట్టాలు ఉన్నాయి. కొందరికి పట్టాలు లేవు. వారికి హక్కు పత్రాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం చేయాలని తెలిపారు. మరియు విద్యుత్తు, రోడ్లు, నీటి వసతి కల్పించాలని డిమాండ్ చేశారు .చెంచు కాలనీ సూర్య చంద్ర స్కూల్ దగ్గర 30 కుటుంబాలు జీవిస్తున్నాయి. గతంలో పాత కోర్టు వెనకాల దాదాపు 30 సంవత్సరాలు నివసించారు. ఇక్కడ నుంచి అక్కడ వెళ్లి ఐదేళ్లు అవుతుంది. వారికి స్థలాలు లేవు. కాబట్టి ప్రభుత్వము నిరుపేదలైన చెంచు వాళ్లకు స్థలం చూయించి ఇంటి నిర్మాణం కు డబ్బులు ఇవ్వాలి. లేదా డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని కోరారు. బుడగ జంగాల కాలనీలో బుడగ జంగం కృష్ణయ్య ఇల్లు రోడ్డుకు అడ్డం ఉందని కూల్చివేశారు. రెండు గదుల ఇల్లు నేలమట్టమయింది. వారికి ఎలాంటి సహాయం అందించలేదు .ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహాయం అందించి ఖాళీగా ఉన్న స్థలంలో ఇల్లు నిర్మాణానికి తోడ్పాటు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక జిల్లా నాయకులు పరమేశ్వర ఆచారి అధ్యక్షతన ధర్నా జరిగింది. కార్యక్రమంలో జిల్లా నాయకులు డి.కురుమయ్య, ఏ. లక్ష్మి, ఉమా, సాయి లీల, జి .మదన్ ,మద్దిలేటి, ఎన్ .రాములు, చుక్క పెంటయ్య, జీ.గట్టయ్య, రాబర్ట్, జి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణ మరియు పరిసర గ్రామాలల్లో ఇళ్ల స్థలాలు,ఇండ్లు మంజూరు చేయాలని శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ సింధుజలకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ పట్టణంతోపాటు మండల పరిధిలోని జుర్యాల, మోట్లపల్లి గ్రామంలో గతంలో పట్టాలు ఇచ్చారు కానీ వాటి స్థలాలు కేటాయించలేదన్నారు.ఈ సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వ విఫ్లమైందని కావున తక్షణమే ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సిఐటియు సహయ కార్యదర్శి శ్రీహరి, సీఐటీయూ నాయకులు మోష, భారతీయుడు ,రాములు, బాలకృష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలతో అధిక లాభాలు

- జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి



నవ తెలంగాణ -కొత్తకోట

మదనాపురం పట్టణ సమీపంలో గల కృషి విజ్ఞాన కేంద్రం నందు శనివారం జాతీయ ఉద్యాన పంటల సంస్థ పథకాలపై అవగాహన, శిక్షణ కార్యక్రమం మరియు ఉద్యాన పంట సాగు రైతు ఆదాయం రెట్టింపు అనువాంశములపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ .. భారతదేశంలో ఎక్కువ యువత ఎక్కువ సాగుకు అనువైన భూమి ఉన్నదని అన్నారు. మనదేశంలో అన్ని రకాల ఉద్యాన పంట తోటలు పండించుకునే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు ఇస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని కూరగాయలను ,పూలు సాగు చేసి అధిక ఆదాయం పొందాలని తెలిపారు. రసాయన అవశేషరహిత వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడం ద్వారా యువత అధికాదాయం పొందవచ్చని తెలిపారు .కొద్ది రోజుల్లో వనపర్తి జిల్లాల్లో కోల్డ్ స్టోరేజ్ గోదాం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు . ఇటి కార్యక్రమంలో మదనపురం మండల జడ్పిటిసి కృష్ణయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ సాగునీరు, ఉచిత కరెంటు, పెట్టుబడి సహాయం మొదలగునవి కార్యక్రమాల ద్వారా రైతుల ఉన్నతికి సహకరిస్తుందని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో జాతీయ పంటల సంస్థ డిప్యూటీ డైరెక్టర్ రవికాంత్ సింగ్ ,ఇతర అధికారులు గోపి, సోమశేఖర్, అంతర్జాతీయ ఉద్యానబోర్డు ద్వారా ఇచ్చే పథకాల గురించి సబ్సిడీలు గురించి రైతులకు వివరించారు. సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ దాదాసాహెబ్, ఈ శిక్షణ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు .ఇటి కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు సురేష్ కుమార్, రాజేంద్ర కుమార్, భవాని, ఉద్యాన పంటల సాగు లో మెలుకువలో సస్యరక్షణ మొదలగు అంశాలను రైతులకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ వెంకటనారాయణ రైతు సమన్వయ సమితి సభ్యులు రవీందర్ రెడ్డి, కెవికె శాస్త్రవేత్తలు మస్తానయ్య, అనిత ,కేవీకే సిబ్బంది ,ఉద్యాన శాఖ అధికారి సురేష్, పెద్దమందడి, రేపల్లి, మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ ,ఎస్టీ, బీసీ అభ్యర్థులకు సివిల్ సర్వీసెస్ మెయిన్స్‌కు ఉచిత కోచింగ్

వనపర్తి : రాష్ట్రంలో టిఎస్‌ఎస్‌సి స్టడీ సర్కిల్ హైదరాబాదు వారు నిర్వహించిన యుపిఎస్‌సిసి సాట్ 2023 పరీక్షలో అర్హత పొందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అభ్యర్థులకు సివిల్ సర్వీసెస్ మెయిన్స్ కు ఉచితంగా కోచింగ్ లో ఇవ్వనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నుషిత శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున దరఖాస్తు చేసుకొనుటకు కుటుంబ వార్షిక ఆదాయం 3.00 లక్షల కంటే తక్కువ గల అభ్యర్థులు జూన్ 30లోగా డాక్యుమెంట్లతో పాటు డైరెక్టర్, టి ఎస్ పి ఎస్ స్టడీ సర్కిల్ బంజారహిల్స్,హైదరాబాద్ కార్యాలయంలో స్వయంగా అందజేయాలని సూచించారు. అభ్యర్థులు తమవెంట యు. పి ఎస్ సి సి సాట్ -2023 హాల్ టికెట్, కుల ధృవీకరణ పత్రం, ఇటీవల ఆదాయ ధృవీకరణ పత్రం, జూన్-2022 నుంచి మే2023 వరకు అభ్యర్థులు ఆఖరిగా చదివిన విద్యార్హత ప్రొవిజనల్ సర్టిఫికెట్స్ తో పాటుగా ఆదార్ కార్డ్, జిరాక్స్, రెండు పాస్ పోర్ట్ సైజ్ పోటోలు తీసునివెళ్లాలని తెలిపారు. మొదటిగా ఎవరు వెళితే వారికి ప్రాధాన్యత ఉంటుందని, అలాగే %టాజ-27 టా-2 దీజ%-2 ఒక నిర్ణీత కేటగిరిలో భర్తీ కాకపోతే ఇతర కేటగిరిలో భర్తీ చేయబడతాయని పేర్కొన్నారు. కావున అభ్యర్థులు సకాలంలో డైరెక్టర్, టి ఎస్ ఎస్ సి స్టడీ సర్కిల్ బంజారహిల్స్,హైదరాబాద్ నందు స్వయంగాస కాలంలో సంప్రదించి అడ్మిషన్ పొందాలని ఆమె సూచించారు.

## రోడ్డుకు ప్రమాదంలో యువకుడు మృతి

పాన్‌గల్ : బాధితు కుటుంబానికి పరిహారం చెల్లించాలని గ్రామ సర్పంచ్ శాంతమ్మ అన్నారు. రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన వనపర్తి జిల్లా పాన్గల్ మండలం తెల్ల రాళ్లపల్లి తండాలో సంఘటన చోటు చేసుకున్నది. గిరిజన యువకుడు శంకర్ నాయక్ (35) తుమ్మకున్న గొర్రెలను అమ్ముకోడానికి హైదరాబాద్ మార్కెట్ కు శు క్రవారం సాయంత్రం వెళ్లారు అయితే హైదరాబాదు నుండి తమ సొంతం గ్రామానికి తెల్ల రాళ్లపల్లి తండాకు వస్తుండగ డీసీఎం గొర్రెలు తీసుకుపోయి అమ్ముకుని తిరిగి వస్తుండగా శనివారం రోజు షాదనగర్ ప్రాంతంలో శనివారం 8 గంటల సమయంలో తమ తీసుకుపోయిన డీసీఎం లారీ ఢీకొన్నది.శంకర్ నాయక్ షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 9 గంటల సమయంలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతుని భార్య సోనీ కథన ప్రకారం తుమ్మ గ్రామం నుండి తోము కున్న గొర్రెలను అమ్ముకోవడానికి హైదరాబాద్ కు వెళ్లారని తిరిగి వస్తుండగా షాద్నగర్ దగ్గర రోడ్డు ప్రమాదంలో భర్త శంకర్ నాయక్ మృతి చెందాలని ఆమె వివరించారు. తల్లి లక్ష్మీ మాట్లాడుతూ కుమారుడు మృతి చెందడంతో తమకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారని వారు గుర్తు చేశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శంకర్ నాయక్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని ఆ గ్రామ సర్పంచ్ శాంతమ్మ తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు

## 26న తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

పాన్‌గల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ప్రజల సంఘాల నాయకులు ఏం బాల్య నాయక్ జి దేవేందర్ ప్రభుత్వం డిమాండ్ పాన్గల్ మండలంలో ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ఇంటి స్థలాలు, సొంతం స్థలములో ఇండ్లు నమ్మించాలని, రేషన్ కార్డు, పించన్ ఈ సమస్యలపై ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో పాన్గల్ మండలంలోని దొండేపల్లి అన్నారం తండా బుసిరెడ్డిపల్లి, తెల్లగా పల్లి తండా లో సర్వే ప్రజా సంఘాల నాయకులు జి దేవేందర్ బాల్య నాయక్ రాము భగత్ వెంకటయ్య చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని అమ్ములు చేయాలని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఇండ్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు పించన్ ఇతర సమస్యలపై మండల కేంద్రంలో 26 తేదీన ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని వందలమంది ప్రజలు పాల్గొనాలని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## ఆసుపత్రి కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలి

నవతెలంగాణ -వనపర్తి

ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ పద్ధతిలో దశాబ్దాల పాటు పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే క్రమబద్రికరించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు. శనివారం వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ విభాగాల కార్మికుల విస్తృత సాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమ పిఎఫ్ ఈఎస్ఐ కార్మిక చట్టాల అనేక వాటిని ఏఐటీయూసీ రాజీలేని సుదీర్ఘ పోరాటాల ఫలితంగా సాధించిందని వైద్య ఉద్యోగ కార్మికుల హక్కుల సాధనకై రాబోయే కాలంలో మరింత సంఘటితమైన పోరాటాలు నిర్వహించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## జూలై 10న ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి



వనపర్తి : వికలాంగులకు సామాజిక భద్రత పెన్షన్ పెంపు కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించాలని ఎన్ పి ఆర్ డి వనపర్తి జిల్లా గౌరవ అధ్యక్షులు డి బాల్ రెడ్డి, అధ్యక్షుడు ప్రభు స్వామి డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక వనపర్తి జిల్లా కమిటీ సమావేశం సిఐటియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ప్రభు స్వామి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం చలో ఢిల్లీ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 20 నుండి జూలై 9 వరకు దేశ వ్యాప్తంగా గ్రామాల్లో సభలు, ప్రచార క్యాంపెయిన్ నీర్వహిస్తున్నామని తెలిపారు. ముగింపుగా జూలై 10న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వేలాది మంది వికలాంగులతో మహాధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. 2011జనాభా లెక్కల ప్రకారం (7రకాల వైకల్యాల ప్రకారం) 2.68 కోట్ల మంది వికలాంగులు ఉన్నారనీ అన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం గుర్తించిన 21రకాల వైకల్యాల ప్రకారం దేశ జనాభాలో 10 నుండి 15 శాతం మంది వికలాంగులు ఉంటారని అన్నారు. కానీ 5వ సర్వేలో 1శాతం మందే వికలాంగులు ఉన్నారని పేర్కొంది.2023 జూన్ నుండి ప్రారంభం అవుతున్న %చీఖీనూ% 6వ సర్వేలో వికలాంగుల వివరాలు నమోదు చేయడానికి అవకాశం లేకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందనీ ఇది ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఐక్య రాజ్య సమితి హక్కుల ఒప్పందం,2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం వికలాంగులను సామాజిక జీవనంలో భాగస్వామ్యం చేయాలని డిమాండ్ చేశారు. మెంటల్ హెల్త్ కేర్ ఆక్ట్ ప్రకారం మానసిక వికలాంగుల సంరక్షణ బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకుందని అన్నారు. దేశ వ్యాప్తంగా యూనిక్ దిసెబుల్డ్ ఐడి పంపిణీ చేయాలనీ నిర్ణయించిన నేటికీ 90.70లక్షల కార్డులు పంపిణీ చేశారు. ఇప్పటి వరకు పంపిణీ చేసిన యు డిఐడి కార్డ్స్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు చెల్లుబాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డి జిల్లా గౌరవాధ్యక్షులు డి బాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ప్రభు స్వామి, జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్, నాయకులు రాములు, బాబు పాల్గొన్నారు.

## నత్త నడకన నిరుపేదల ఇండ్లు

పెబ్బేరు : నత్త నడకన నాణ్యత లోపంతో పేదల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణాలు జరుగుతున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు ఉన్నారు. శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెబ్బేరు మండలం పాత పల్లి గ్రామంలో నిరుపేదలు ఇండ్లు లేని వారైనా దళితుల కోసం ప్రభుత్వం చేపట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు రెండున్నర సంవత్సరాల నుంచి నత్త నడకన నాణ్యతలేని ఇండ్లుగా నిర్మాణం అవుతూనే... ఉన్నట్లుగా నిర్మితమవుతున్న పేదల డబల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు మాట్లాడారు. పాతపల్లి గ్రామ దళితులు తరతరాల నుంచి ఇల్లు లేని పేదలుగా నివసిస్తూ తమకు ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వాలని ప్రభుత్వానికి అనేక సందర్భాల్లో అర్జీలు పెట్టుకోగా 2021 జూన్ 20వ తేదీ నాడు రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, నిరంజన్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్, జిల్లా కమిటీ సభ్యులు ఆర్ దేవన్న,, సి ప్రసాద్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఉపకులాల హక్కుల పోరాట సమితి ఎన్నిక

నవ తెలంగాణ - మరికల్

మరికల్ ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి శనివారం గాయత్రి ఫంక్షన్ హాల్ రాష్ట్ర అధ్యక్షుడు బైరి వెంకటేష్ ఆధ్వర్యంలో ఉమ్మడి పాలమూరు జిల్లా నూతన కమిటీని హెూలీయ దాసరి శ్రీ నారా కొండయ్య ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నారా కొండయ్య మాట్లాడుతూ ఎస్సీ 57 ఉప కులాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కావున 57 పొక్కులాలు కలిసికట్టుగా పోరాడి మన హక్కులను సాధించకుందామన్నారు. కార్యక్రమానికి మాదాసి కురువ రాష్ట్ర కోశాధికారి అడ్వకేట్ శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరికల్ మండల ఎడ్లస్బూర్ గ్రామం నివాసి బండారి మల్లేష్, కార్యవర్గ సభ్యులు పోతుల మల్లేష్, చిత్తనూరు ఆశప్ప, ఉపకులాల సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.


### పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Puli Uma Devi W/s Puli Srisailam , వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 25-06-2023 నుండి 30-06-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

Residential H.No.2-23,northern side,an extent of 189.40 sq.yards,RCC roof plinth area 1120.17 sq.ft.,situated within the limits of karvanga Village,Telkapally Mandal, Nagarkurnool Dist,**boun dedby ;**
**East:** 25 ft road
**West:**Open land
**North:** House of Puli Rangaiah
**South:**House of Puli Krishnaiah

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

### పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Kesha Swamulu S/o Keshapaga Narsimha, వారికి ఇచ్చు LO AN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 25-06-2023 నుండి 30-06-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

Residential H.No.1-161,extent 277.77 sq. yards,RCC roof plinth area 1122 sq.fts.,situated at Jonnalaboguda Village,Peddakothapally Mandal,Nagarkurnool Dist, **boun dedby ;**
**East:** House of Danaiah
**West:**House of Jyothi
**North:** House of Vishnu
**South:**20 ft road

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

### పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Pasha Bheemudu S/o Pasha Balram, వారికి ఇచ్చు LO AN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 25-06-2023 నుండి 30-06-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

Residential house open plot in H.No.4-79, an extent of 172 sq.yards,situated within the limits of Uyyalawada,Nagarkurnool Town & Dist, **boun dedby ;**
**East:** Road leading from Uyyalawada to Thirumalapur
**West:**House of M.Chinnaiah
**North:** open place of G.Ramulu
**South:**House of M.Rohini

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

### పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Karrep pa s/o thimmappa, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 25-06-2023 నుండి 30-06-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

The plot No.3 in Sy.No.207 piki & 207 Kha total extent of 195.13 Square Yards situated at D.Amravai village of Maldakal Mandal,Jogulamba Gadwal District **bou n dedby ;**
**East:** 20' ft road
**West:**100 feets Maldakal to Gadwal R &B Road
**North:** plot no.4 & 5
**South:**plot no.2

ADVOCATE
B.SATYANARAYANA
cell no : 9440776007

### పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Gajula Sunitha W/o Gajula Vijay kuma, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 25-06-20 23 నుండి 30-06-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

The plot No.35 in Sy.No.913/A3,piki extent of 20'x60' feets total extent of 133.33 Square yards situated at Ieeja Town,Jogulamba Gadwal District **bou nd edby ;**
**East:** Road
**West:**Remaining plots
**North:** plot no.34
**South:**plot no.36

ADVOCATE
B.SATYANARAYANA
cell no : 9440776007

### పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Akram Bin Afsar S/o Afsar Bin Abdul Gafoor, వారికి ఇచ్చు LO AN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 25-06-2023 నుండి 30-06-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నం దు గాని తెలియజేయగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

Residential house plot no.27,an extent of 133.33 sq.yards,in sy.no.509,situated with in the limits of Atmakur Village & Mandal, Wanaparthy Dist, **boun dedby ;**
**East:** 20 ft Road
**West:**plot no 20
**North:** plot no 28
**South:**plot no 26

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

### పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Satharla Anjaneyulu S/o Satharla Balaiah,, వారికి ఇచ్చు LO AN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 25-06-2023 నుండి 30-06-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నం దు గాని తెలియజేయగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

Residential House plot,extent 181.50 sq.yards,in sy.no.506,situated at Mahalingapuram (Dhobipet) village,Alamkhanguda GP,Shankarpally Mandal,R.R.Dist., **boun dedby ;**
**East:** Land of Dammannagari Narsimba Reddy
**West:**Land of D.Sunandha
**North:**Land of Dammannagari Raji Reddy
**South:**9 ft road,& Land of Buchi Reddy

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

### పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Ravi Kumar s/o Srinivasulu, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 25-06-2023 నుండి 30-06-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

Residential open plot no.10,an extent of 133.33 sq.yards,in Sy.No.95/A2,95/E3, 95/E5,95E6,95/E8,situated with in the limits of Nagavaram Village Wanaparthy Mandal & Dist, **boun dedby ;**
**East:** 20 ft Road
**West:**18 ft Road
**North:** plot no 11
**South:**plot no 09

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

### పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు P ravi s/o p.ceraiah, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 25-06-20 23 నుండి 30-06-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

The plot No.12 in Sy.Nos.229/A/2,232/A/2,228/A/A,229/A/3,232/A/3,229/A/3,229/A/3,229/A/2,229/A/1,229/AA,229/Aa piki total extent of 195.55 Square yards situated at Paipadu village of Waddepally Municipality,Jogulamba Gadwal District **bou nd edby ;**
**East:** plot no.49
**West:**30'feets width Road
**North:** 30'feets width Road
**South:**plot no.11

ADVOCATE
B.SATYANARAYANA
cell no : 9440776007

### పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Bolemoni Damodar W/o late Bolemoni Balaiah, వారికి ఇచ్చు LO AN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 25-06-2023 నుండి 30-06-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నం దు గాని తెలియజేయగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

H.No.17-61 north side half share in plot nos. 8&9 with plot area 75 Sq.yards in sy.no.1255 & 1256 situated at Shankargunj road veedhi,High School road Wanaparthy town & dist.with the following **boun dedby ;**
**East:** High School Road
**West:**30 feet wide road.
**North:** Other's house with common wall
**South:**Remaining half share

B.GOPALREDDI,
ADVOCATE,
VALLABHNAGAR
WANAPARTHY
9490007106

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్, కల్వకుర్తి
నాగర్‌కర్నూల్, జిల్లా
ఆదివారం 25 జూన్ 2023


## అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

నవతెలంగాణ- కల్వకుర్తి

అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని అంగన్వాడీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు విజయలక్ష్మి డిమాండ్ చేశారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన రాష్ట్ర జీపు జాత శనివారం సాయంత్రం కల్వకుర్తికి చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక సిఐటియు నాయకులు, అంగన్వాడి ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి విజయలక్ష్మి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంగన్వాడి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా జీపు జాత నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, స్థానిక అంగన్వాడీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో బీఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకుల చేరికలు



వంగూరు : వంగూరు మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య సారధ్యంలో శనివారం రంగాపూర్ పోల్కంపల్లి ఉమ్మాపూర్ వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు 100 మంది డిసిసి జిల్లా అధ్యక్షులు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో. టి.పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో హైదరాబాదులో కాంగ్రెస్‌లో చేరారు. . ఈ సందర్భంగా క్యామ మల్లయ్య మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను దగా చేసిందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేసీఆర్ వివిధ వర్గాల ప్రజలను కులాల పేరుతో వైశ్యామ్యాలను సృష్టించి గందరగోళం చేసే పద్ధతి రాష్ట్రంలో ఉత్పన్నం చేశారని ఆయన విమర్శించారు. తెలంగాణ హయాంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని దాన్ని దృష్టిలో పెట్టుకొని వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ వైపు వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ రెడ్డి రమేష్ రెడ్డి అశోక్ రెడ్డి శ్రీశైలం శ్రీను తదితరులు ఉన్నారు.

## ఈనెల 27న పట్టుబడ్డ వాహనాలకు వేలం పాట

తెలకపల్లి : మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఈ నెల 27న మంగళవారం ఉదయం11 గంటలకు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఇటీవల వివిధ నేరాల్లో పట్టుబడ్డ 12 ద్విచక్ర వాహనాలకు,1 ఆటోకు నాగర్ కర్నూలు జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ఫయాసుద్దీన్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ ఇంచార్జి సీఐ జనార్ధన్ శనివారం తెలిపారు. ఆసక్తిగలవారు 5 వేల రూపాయలు డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనాలని వారు కోరారు. ఒకవేళ వేలంపాటలో ద్విచక్ర వాహనం రాకపోతే అదే రోజు మధ్యాహ్నం డిపాజిట్ రూపాయలు వేలంపాట దారులకు చెల్లించనున్నట్లు వారు తెలిపారు.

## బాధిత కుటుంబానికి సీఎం సహాయనిది అందజేత



తెలకపల్లి : మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన రితిక ఇటీవల అనారోగ్యానికి గురి కాగా విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 74 వేల రూపాయలు మంజూరు చేయించి అందుకు సంబంధించిన చెక్కును మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ,బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు గ్రామ సర్పంచ్ ఎత్తపు శృతి విష్ణు, నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 27న ఆర్టీసీ డిపోలో రక్తదాన శిబిరం

కందనూలు : నాగర్ కర్నూలు డిపో ఉద్యోగస్తులకు మంగళవారం రోజున ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు నాగర్ కర్నూల్ డిపోలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడమైనది డిపో మేనేజర్ తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులు మరియు కుటుంబసభ్యులు వారి బంధుమిత్రులు వారి స్నేహితులు, స్నేహితుల పిల్లలు, కాలేజీ విద్యార్థిని విద్యార్థులు గాని గ్రామాల వారీగా ....మండలాల వారీగా... ఎవరైనా సరే రక్తదానం చేయవచ్చని పెర్కొన్నారు.

## పిడుగు పడి ఆవు మృతువాత ..

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన గుత్తి రామకృష్ణ అనే రైతు కు చెందిన పాడి ఆవు శుక్రవారం అర్ధరాత్రి కురిసిన వర్షం కారణంగా పిడుగు పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే రామకృష్ణ రోజు మాదిరిగానే తన వ్యవసాయ పొలంలోనీ పశువుల పాక వద్ద ఆవు ను కట్టివేసి ఇంటికి వెళ్ళాడు. శనివారం తెల్లవారుజామున పాలు పితికేందుకు తన వ్యవసాయ పొలానికి వెళ్లగా అప్పటికే పిడుగు పడి మృతి చెంది మిగతాజీవిగా పడి ఉన్న ఆవును చూసి బోరున విలపించాడు. దాదాపు ఆవు విలువ సుమారు రూ 60 వేలు ఉంటుందని ప్రభుత్వపరంగా నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతు కోరుతున్నారు.

## గృహలక్ష్మి నిబంధనలలో మార్పులు చేయాలి

నవ తెలంగాణ కందనూలు

రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ఇంటి నిర్మాణానికై మూడు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి ప్రభుత్వం నిబంధనలు విడుదల చేసిందని వాటిలో మార్పు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి జి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల డిప్యూటీ తహసీల్దార్ గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటి పని ప్రారంభించిన తర్వాత మొదటి దశలో లక్ష రూపాయలు రెండు దశలో లక్ష రూపాయలు స్లాబ్ వేసిన తర్వాత లక్ష రూపాయలు ఇస్తామని చెబుతుందని కానీ డబ్బులు లేకనే ఇండ్లు నిర్మించుకోలేకపోయారని తెలిపారు. పేదలని విషయాన్ని ప్రభుత్వం గ్రహించాలన్నారు. ఇంటి ప్రారంభంలోనే డబ్బులు ఇవ్వాలని కోరారు కేవలం మహిళలపై మాత్రమే ఈ డబ్బులు ఇస్తామని చెబుతున్నదని దీనిని కూడా సడలించి కుటుంబంలో ఎవరికైనా అర్హులున్న వారికి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సత్యనారాయణ, భాస్కర్ ,నాగరాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండగా బీఆర్ఎస్

నవతెలంగాణ - తిమ్మాజిపేట

పేద కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. మండలంలోనీ ఎదిరపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు వడ్ల బ్రహ్మాచారి ఇటీవలే ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందడంతో వారికి పార్టీ ప్రమాద బీమా పథకం కింద రూ.2,00,000 లక్షల రూపాయలు మంజూరు చేయించి ఎదిరపల్లి గ్రామంలో శనివారం ఎమ్మెల్యే మర్రి స్వయంగా వారి ఇంటికి వెళ్లి వెళ్ళి వారి కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల చెక్కును అందజేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగో ప్రదీప్, ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, జెడ్పిటిసి దయాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ ,మార్కెట్ డైరెక్టర్ హుస్సేన్ ,గౌడ సంఘం మండల అధ్యక్షులు నాగరాజు గౌడ్, స్వామి వెంకటేష్ ,ప్రశాంత్, సత్యం, యాదగిరి ,పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకానికి నిధులు పెంచాలి

నవతెలంగాణ -బల్మూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి పథకానికి నిధులు పెంచుతూ ఖచ్చితమైన ప్రకటన చేయాలని సీపీఐ)ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలైన వారికి ఇండ్లు నిర్మించుకునేందుకు మూడు లక్షల రూపాయలు ఏమాత్రం సరిపోవని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల వాతావరణం సమీపిస్తుండడంతో పేదల ఇండ్ల నిర్మాణాలకు నామమాత్రంగా నిధులు కేటాయిస్తున్నట్లు ఆరోపించారు. ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులు కేటాయించాలని, ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం తో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి రూపాయలు తొమ్మిది లక్షలు ఖర్చు చేస్తుండగా పేదలు నిర్మించుకునే ఇండ్లకు ప్రభుత్వం మూడు లక్షలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఐదు లక్షలు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం 10 లక్షలతో కేటాయించాలని మొత్తం ఇల్లు నిర్మించుకునే పేదలకు 15 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# జ్ఞానవంతమైన విద్యను అందించాలి

• నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



నవతెలంగాణ - తిమ్మాజిపేట

తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తులు అంతస్తుల కన్న ముఖ్యంగా జ్ఞానవంతమైన విద్యను అందించాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. శనివారం తిమ్మాజిపేట మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలతో పాటు ఎదిరెపల్లి మన ఊరు మన బడి పాఠశాలను ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు సరిగా చెప్పరనే అపవాదు చాలా మంది తల్లిదండ్రుల్లో ఉందని ప్రభుత్వ పాఠశాలల్లోనే జ్ఞానవంతమైన ఇంగ్లీష్ మీడియం విద్య అందుతుందని ఇది తెలియకనే చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదివిస్తూ వేల రూపాయల ఫీజులు చెల్లిస్తూ ప్రైవేట్ పాఠశాలల్లో బట్టీ చదువులు తప్ప జ్ఞానవంతమైన విద్యను అందించడం లేదుని ప్రభుత్వ పాఠశాలల్లో సమర్థమైన శిక్షణ పొందిన ఉపాధ్యాయులు పనిచేస్తున్నరన్నారు. వారి కృషి ఫలితంగానే ప్రభుత్వ పాఠశాలలు మెరుగైన ఫలితాలు సాధి స్తున్నాయన్నారు. మంచి పాఠశాలలు, విద్యా బోధన, వసతులు, మంచి ఆహారం ఉంటే విద్యార్థులు ఉత్సాహంగా చదువుకుంటారని చెప్పారు. ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ కరువవడంతో తల్లితండ్రులు కష్టపడి తమ పిల్లలను ప్రైవేటుకు పంపిస్తున్నారని తెలిపారు. జ్ఞానవంతమైన సమాజం నిర్మాణమవుతుందని ఆలోచనతోనే తను 15 కోట్లు ఖర్చు చేసి 4 ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో బాగు చేయడం జరిగిందన్నారు. ఆయన తెలిపారు. ఇందులోభాగంగా సుదీర్ఘ కసరత్తు అనంతరం మన ఊరు- మన బడి కార్యక్రమానికి కేసీఆర్ శ్రీకారం చుట్టారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద రాజులు, ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, జడ్పిటిసి దయాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ తాహసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో కరుణశ్రీ, మండల విద్యాధికారి శ్రీనివాసులు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్ జిల్లా మార్కెట్ డైరెక్టర్ హుస్సేని నాయకులు నాగరాజు గౌడ్ ప్రశాంత్ యాదగిరి కాళ్ళ రాజు వెంకటేష్ శ్యామ్ రాజు ఆయా గ్రామాల సర్పంచులు స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని గొరిట నుండి బాజీపూర్ వరకు 5 కోట్ల 4 లక్షల రూపాయలతో కొత్తగా బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గ్రామంలో 50 లక్షల రూపాయలతో కొత్తగా ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఏకరూప దుస్తులను గ్రామ సర్పంచ్ సత్యం యాదవ్ తో కలిసి పంపించేశారు. నిర్మాణ పనులు తొందరగా పూర్తి చేయాలని నాణ్యతతో నిర్మించాలని సదర్ కాంట్రాక్టర్కు సూచించారు. ఈ సందర్భంగా తమ గ్రామాలకు కొత్తగా రోడ్డు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే కు జీవితాంతం రుణపడి ఉంటామని గోరిట బాజీపూర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో గోవిందరాజులు ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి జడ్పిటిసి దయాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ గ్రామ సర్పంచ్ సత్యం యాదవ్ మండల విద్యాధికారి శ్రీనివాసులు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ సర్పంచుల సంఘం అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్ జిల్లా మార్కెట్ డైరెక్టర్ హుస్సేని నాయకులు అయూబ్ ఖాన్ ఉప సర్పంచ్ నరేందర్ ప్రశాంత్ యాదగిరి కాళ్ళ రాజు కొత్త వెంకటేష్ సర్పంచులు అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ వర్కర్ల సమ్మెను జయప్రదం చేయండి : సీఐటీయూ





కందనూలు : జులై 6 నుంచి గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నామని సమ్మెను కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమావేశం జరిగింది. గ్రామపంచాయతీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26000 ఇవ్వాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రమాదవశాత్తు మరణించిన ప్రతి కార్మికుడికి 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కరోనాకాలంలో కూడా తమ ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవ చేశారని కేవలం 1000 రూపాయల వేతనం పెంచి ప్రభుత్వం చేతులు దులుపుకోవడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రెస్సులు సబ్బులు శానిటైజర్స్ బ్లౌజులు కనీసం ఇవ్వడం లేదని కార్మికులకు అవసరమైన పనిముట్లను కూడా ఇవ్వడం లేదని అన్నారు సమస్యల పరిష్కారం కోసం జరిగే ఈ సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ప్రభుత్వం చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి రామకృష్ణ కురుమయ్య తిరుపతయ్య వెంకటయ్య కృష్ణయ్య రాములు మల్లయ్య పాల్గొన్నారు



కొల్లాపూర్ రూరల్ : గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని గ్రామపంచాయతీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కొల్లాపూర్ మండలంలోని కుడికిల్ల గ్రామంలో పంచాయతీ కార్యదర్శికి సమ్మె నోటీసు ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది సహదేవుడు, చంద్రమ్మ, చెన్నమ్మ, లక్ష్మీ, దేవమ్మ, అర్జునయ్య పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : జూలై 6 నుంచి గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టే సమ్మెను జయప్రదం చేయాలని మండల సిఐటియు కన్వీనర్ ఇంద్రకంటి బాలస్వామి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ శశికళ శివశంకర్, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగ శేషులకు సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సెక్రటరీ చంద్రయ్య, గ్రామపంచాయతీ కార్మికులు రవీందర్, మల్లయ్య ,వెంకటయ్య ,రవి ,రాఘవేందర్ ,ఎల్లమ్మ చేన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ వసతి గృహాల దగ్గర అపరిశుభ్రం

నవతెలంగాణ- కందనూలు

కస్తూర్బా గాంధీ గాంధీ వసతి గృహాల దగ్గర అపరిశుభ్రం ఉందని వేంటనే శుభ్రం చేయాలని బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే రామకృష్ణ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ మేనేజర్ కి శనివారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే రామకృష్ణ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ ఎస్సీ హాస్టల్, బీసీ హాస్టల్, అదేవిధంగా కస్తూర్బా గాంధీ ఏ ఒక్క హాస్టల్ దగ్గరికి చెత్త బండి వెళ్లకపోవడం వలన విద్యార్థులు వివిధ రకాల ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యా సంవత్సరం 2023 -24 ప్రారంభమై పది రోజులు కావస్తున్న ఏ ఒక్క హాస్టల్కు చెత్త బండి వెళ్లకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అదేవిధంగా ఇప్పుడు వర్షాకాలం మొదలైంది కాబట్టి వివిధ రకాల మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వివిధ రకాల విషజ్వరాల బారిన విద్యార్థులు పడకుండా చొరవ తీసుకోవాలని అన్నారు. ఎస్సీ, మరియు బిసి, కస్తూర్బా గాంధీ వసతి గృహాల దగ్గర అపరిశుభ్రం ఉండడం వలన విద్యార్థులు ఇబ్బంది పడతారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ సమస్యను విచారించి సమస్యను పరిష్కరించాలన్నారు. లేనియెడల బిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఎన్ సురేష్, ఏ శివ, ఎం రాములు, వేణు కుమార్ పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చేవరకు పోరాడుతాం



నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

జిల్లాలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక జిల్లా కమిటీ నాయకులు ఆర్ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని పెద్ద కార్వాముల గ్రామంలో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో గతంలో పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోరాట వేదిక జిల్లా నాయకులు ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ దాదాపుగా 20 ఏళ్ల క్రితం పెద్ద కార్వాముల గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ కై సర్వేనెంబర్ 301. 302 సర్వే నెంబర్లలో 19 ఎకరాల 14 గుంటలు ప్రభుత్వం కొనుగోలు చేసి నేటికీ పంపిణీ చేయకుండా వదిలేశారని అట్టి ప్రభుత్వ స్థలంలో కొంత భాగంలో విజయడైరీ,పాఠశాల,అంగన్వాడి కేంద్రాన్నినిర్మించారని ,ప్రస్తుతము మిగిలి ఉన్న స్థలంలో పేదలకు ఇళ్ల పట్టాలు వెంటనే పంపిణీ చేసి ఇంటి నిర్మాణం కై మూడు లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వీటితోపాటుగా చిన్న కొత్తపల్లి, కొత్త యాపట్ల, పాతయాపట్ల గ్రామాలలో ఇళ్ల స్థలాలు పంపిణి భూమి సేకరించి ఏళ్ల గడుస్తున్న పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయకపోవడం పాలకుల, అధికారుల నిర్లక్ష్యమేనని ఆయన దుయ్యబట్టారు. ఉమ్మడి కుటుంబాలలో నేటికీ ఒకటే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు నివాసం కొనసాగిస్తున్నారని, ఇట్టి కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని ఆయన అన్నారు. పేదల కోసం సేకరించిన భూమిని ఇండ్ల పట్టాలు వెంటనే పంపించాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పేదలను సమీకరించి ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. అంతేకాక జిల్లావ్యాప్తంగా వృద్ధాప్య పెన్షన్లు, వితంతు పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లు ,ధరణి భూ సమస్యలు, ఉపాధి కూలీల పెండింగ్ బిల్లుల సమస్యల వంటి అనేక రకాలుగా సమస్యలను పేదలు ఎదుర్కొంటున్నారని పేదల సమస్యలు పరిష్కారం చేసేంతవరకు పేదల పక్షాన నిలిచి పోరాటాలు కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం నాయక్ ,బాలకృష్ణయ్య, మల్లయ్య ,బాలస్వామి, ఉపాధి కూలీలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

వంగూరు : వంగూరు మండలం డిండి చింతపల్లి గ్రామంలో ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు కేటాయించిన భూమిలో ఇళ్ల స్థలాలు లేని పిల్లలందరికీ ఇవ్వాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నాకు దిగారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు రైతు సంఘం నాయకులు రాములు సిపిఎం మండల కార్యదర్శి బాలస్వామి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె జగన్ రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణయ్య శనివారం ఐదవ రోజు దిండి చింతపల్లి గ్రామంలో పేదలందరితో కలిసి ఇళ్లస్థలాల భూమిని పరిశీలించి వెంటనే ఈ భూములను ఇళ్లస్థలాలు లేని పేదలందరికీ ఇవ్వాలని లేని పక్షంలో పేదలందరూ గుడిసెలు వేసుకొని ఇక్కడే ఉంటారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేటాయించిన ఈ భూమిలో ప్రభుత్వం రైతు వేదికలు ఫంక్షన్ హాల్ లో క్రీడా ప్రాంగణాలు లాంటి వాటికి కేటాయించడం పేదలకు తీరని అన్యాయం చేస్తుందని ఇళ్లస్థలాల కేటాయించిన స్థలాన్ని ప్రభుత్వం ఇతర అవసరాలకు వాడుకోవడం దుర్మార్గమని అన్నారు . ఇండ్ల స్థలాల కోసం సేకరించిన ఈ భూమిని ఎట్టి పరిస్థితుల్లో వదులుకోమని అది పేదలకే చెందాలని డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరాడుతాం జిల్లా స్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల మల్లయ్య జయమ్మ సువర్ణ లింగమ్మ మణమ్మ లక్ష్మమ్మ చిట్టెమ్మ 40 మంది పేదలు పాల్గొన్నారు.

## ఆరెకటిక భవన పనికి స్థలం కేటాయించడం పట్ల హర్షం

నవ తెలంగాణ- కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణంలో ఆరె కటికల సంఘం భవన నిర్మాణానికి 500 గజాల స్థలం కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల జిల్లా నాయకులు సోమాజి హర్షం ప్రకటించారు. 500 గజాలకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని శనివారం స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, తహసిల్దార్ రామిరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరే కటిక కులస్తుల కోరిక మేరకు స్థలం కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

## రైతులు రైతుబంధుకు దరఖాస్తులు చేసుకోవాలి

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండలంలోని రైతులు 2023 సంవత్సరానికి జూన్ 16వ తేదీ వరకు కొత్తగా పట్టాదారు పాసు పుస్తకం పొందిన రైతులందరూ అర్హులు అవుతారని రైతులు రైతుబంధుకు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రమేష్ నాయక్ శనివారంఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకో దలచిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు సేవింగ్ అకౌంట్ బుక్ జిరాక్స్ లను మరియు దరఖాస్తు ఫారం నింపి సమీపంలో ఉన్న రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలని ఇట్టి సదవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## 27న చలో ఈఎన్‌సి కార్యాలయం ముట్టడి

నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్

తమ హక్కులను సాధించుకునేందుకు ముందు వరుసలో ఉండి ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు తెలిపారు. ధర్నా సంబంధించి కొల్లాపూర్ మండలం, ఎల్లూర్ పంప్ హౌస్ దగ్గర వాల్ పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులకు జి.ఓ.నెం.60 ప్రకారం స్కిల్డ్ రూ.22,750/-,సెమీ స్కిల్డ్ రూ.19.500/-, అన్స్కిల్ రూ.15,600/- అమలు చేయాలన్నారు. కార్మికులకు అందవల్సిన న్యాయబద్ధమైన హక్కులను కల్పించాలి. రాష్ట్రంలో ఉన్నటువంటి మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని తమ హక్కులను సాధించుకునేందుకు ముందు వరుసలో ఉండి ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి జిల్లా మిషన్ భగీరథ యూనియన్ జనరల్ సెక్రెటరీ రాము.శంకర్ నాయక్ , సబీర్ పాష , కర్ణకర్ , పవన్ కుమార్ , దేవేంద్ర , మహేశ్వర్ , మహేష్ , గట్టు రాముడు,శివ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లాలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన జిల్లా కోఆర్డినేటర్ చత్రు నాయక్ ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో కలిపి పంచాయతీరాజ్ చట్టాల పైన అవగాహన కార్యక్రమాన్ని కోసం రెండు రోజులపాటు శిక్షణ తరగతులను ఏర్పాటు చేయాలని రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన రాష్ట్ర అధ్యక్షులు రాచమల్ల సిద్దేశ్వర్ అన్నారు. ఆనాడు రాజీవ్ గాంధీ గారు తీసుకొచ్చిన పంచాయతీ రాజ్ చట్టం 73 74 అమెండ్మెంట్ ద్వారా గ్రామాల అభివృద్ధికి నేరుగా కేంద్రం నుంచి డబ్బులు వచ్చే విధంగా చట్టాన్ని తీసుకొస్తే ఈనాడు స్థానిక సంస్థలకు నిర్వీర్యం చేస్తున్నారని అట్టి విషయాల గురించి ప్రజలకు వివరించే విధంగా చట్టాల పైన శిక్షణ తరగతులు తెలియజేయుటకు ఢిల్లీలోని నేతాజీ భవన్ నుండి శిక్షణ కలిగిన వారితో చట్టాలపై ప్రత్యేక శిక్షణ తరగతులు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులకు చట్టాల గురించి చెప్పాలని తెలిపారు. రాజీవ్ గాంధీ షన్లో యువకులందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సునందర్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాము, దోమలపెంట ఎంపిటిసి మల్లికార్జున్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు బట్టలు వితరణ



అచ్చంపేట రూరల్ : అచ్చంపేట పట్టణంలో గల శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలకు అనుబంధంగా నడుస్తున్న వనవాసి సేవా ప్రకల్ప బాలుర హాస్టల్ విద్యార్థులకు ఏకల్ ఆరోగ్య ఫౌండేషన్ ఆఫ్ ఇండియా బెంగుళూరు వారు డ్రస్సులు డొనేట్ చేయడం జరిగిందని పాఠశాల సహా ప్రధానాచార్యులు మంతటి క్రాంతి కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శాంతి,వినోద్ అగర్వాల్,సరిత బన్సాలి,అశోక్ ఠాగూర్,షీలా ఠాగూర్ మాట్లాడుతూ సమాజంలో అందరిలాగే ఆదివాసి పిల్లలు కూడా ఉన్నత చదువులు చదివి మంచి స్థాయికి ఎదగాలని అన్నారు ఈ కార్యక్రమంలో కోట భాస్కర్,క్రాంతి కుమార్,లక్ష్మీ నరసింహ,నారాయణ,కుమారస్వామి,ఉదయ కుమారి పాల్గొని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు

## భీమయ్య గౌడ్ ను పరామర్శించిన గోలీ...

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని చెరుకూర్ గ్రామ మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్‌ను టీఆర్‌యస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి శనివారం చెరుకూర్ గ్రామానికి వెళ్లి పరామర్శించారు. భీమయ్య గౌడ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే యెన్నం హాస్పిటల్ లో పలువురు రోగులను గోలి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. ఆసుపత్రి వైద్యుల తో మాట్లాడి మెరుగైన వైద్య అందించాలని సూచించారు. ఆయన వెంట సర్పంచ్ గోరటి శ్రీనివాస్ , సుభాష్ , సతీష్ , తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

నవతెలంగాణ - తెలకపల్లి

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని షీ టీం సభ్యులు వెంకటయ్య అన్నారు మంగళవారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్లైన్లో జరుగుతున్న మోసాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని సైబర్ వలలో చిక్కుకోకూడదని విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ జిల్లాలో ఉన్న షీ టీం బృందం ప్రభుత్వ విద్య సంస్థలలో ఈవ్ టీజింగ్ పై రక్షణ కొరకు షీ టీం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని అన్నారు అమ్మాయిలు స్కూల్లో సేఫ్ గా ఉన్నప్పటికీ ఎక్కడైనా మగవారి ద్వారా వేధింపులకు గురి అయితే వెంటనే షీ టీం నెంబర్ 8712657676 కు లేదా100 నంబర్ కి ఫోన్ చేసి మీ సమస్యను అధిగమించవచ్చునని అన్నారు గ్రామాలలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగిన 1098 లేదా 100 టోల్ ఫ్రీ నెంబర్ కి తెలపాలని ఆపదలో రక్షించేవారు ఒక్క ఫోన్ కాల్ దూరంలో ఉన్నారని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో స్కూలు ఇంచార్జ్ హెడ్మాస్టర్ మల్లికార్జున్ గారు ఉపాధ్యాయ బృందం ఉమెన్ హబ్ డిస్టిక్ కో ఆర్డినేటర్ శ్వేత షీ టీమ్ సభ్యులు వెంకట్ నాయక్, ఏహెచ్‌టియు పాండు, మౌనిక, పోలీసు కానిస్టేబుల్ ఆంజనేయులు ,దశరథం లు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT KURNOOL
ARC/KNL No.01/2023

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt.Ltd,KURNOOL,Rep.by its Manager/Foreman...
....Disputant

Vs

Mr. A.Sudhakar & Others. ...Opponents

NOTICE TO OPPONENTS TO 1 TO 4

1) Anisetty Sudhakar S/o A.Nagaiah,aged 53 years,Working as Headmaster,ZPH School,Pothireddypalli(V),Thimmajipeta(P&M),Nagar Kurnool Dt.
2) Anne Baswaraj S/o Sivarajappa,aged 35 years,M/s Sri Communication,D.No.1-29-A, Tirumalagiri,Balanagar,Mahaboob Nagar Dt.
3) Jakati Jangaiah,S/o J.Chennaiah,aged 48 years Working as Telugu Pandit Gr-II, ZPH School ThimmajiPet,NagarKurnool Dt.
4) Pathlavath Ravi S/o P.Ramchander aged 39 Years Working as Physical Educational Teacher,ZPH School Pothireddy Palli (V) Thimmajipet (M) Nagar Kurnool Dt.

పై దావా నుందుDisputant కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.71366/-అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీ పైన దాఖలు చేసిన డిస్ప్యూట్ 1 నుండి 4 వరకు Opponents అయిన మీరు తేది; 01-07-2023 ఉదయం 10; 30 గంటలకు పై కోర్టు వద్ద హాజరై మీకు ఏమైన అభ్యంతర ములు ఉన్నచో తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునవి ఇందు మూలముగా తెలియజేయడమైనది.

( కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది; 01-07-2023

BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL EXOWLE

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట | జోగులాంబ గద్వాల

ఆదివారం 25 జూన్ 2023

## సీసీ రోడ్డు పనులను నాణ్యతగా నిర్వహించాలి

నవ తెలంగాణ- అలంపూర్

అలంపూర్ పట్టణంలోని 2వ 6వ, 7వ వార్డులైన సంతోష్ నగర్, అంబేడ్కర్ కాలనీ, అక్బర్ పేట్ కాలనీలో నిర్వహిస్తున్న ఏడు కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమవెంకటేష్ పరిశీలించారు. సీసీ రోడ్లను నాణ్యతగా వేయాలని, క్యూరింగ్ తగినంతగా చేయాలని, ఇందుకు కాలనీలోని ప్రజల సహకరించాలని కోరారు. ఆయా వార్డుల ప్రజల పిర్యాదులను అవసరమైన ప్రతి కాలనీలో సిసి రోడ్లు నిర్మిస్తామని అన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్ మున్సిపాలిటి అభివృద్ధి కి 25 కోట్లను మంజూరు చేశారని, వాటిలో రోడ్లకు ప్రధాన్యత ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేష్ వర్క్ ఇన్స్ పెక్టర్ శేఖర్, శానీటరీ ఇన్స్ పెక్టర్ సామేలు, మున్సిపల్ సిబ్బంది అనిల్, రమేష్, కాలనీల ప్రజలు పాల్గొన్నారు.



## పనులలో వేగవంతం పెంచండి: ఎంపీడీవో



నవ తెలంగాణ- ఊట్కూర్

హరితహారం కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటేందుకు పనుల లో వేగవంతం చేయాలని ఎంపీడీవో కాళ్ళ ప్ప అన్నారు శనివారం మండల పరిధిలోని కొల్లూర్ శివారులో అలాగే చిన్న పొర్ల గ్రామ రోడ్డుకు ఇరువైపున మొక్కలు నాటేందుకు గుంతలు తీసే పనులను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో వేగవంచం పెంచాలని కూలీలకు సూచించారు హరితహారం కార్యక్రమం ప్రారంభం అయ్యే ముందు మండలంలో ప్రతి గ్రామంలో గుంతలు తీసే పనులు పూర్తి చేయాలని సిబ్బంది సూచించారు ఈ కార్యక్రమంలో ఈసీ శ్రీనివాస్ పాల్గొన్నారు

## శాస్త్రీయపరిజ్ఞానంతో అధిక దిగుబడులు సాధ్యం



నవతెలంగాణ - తెలకపల్లి

శాస్త్రీయ పరిజ్ఞానంతో వాన కాలంలో పంటల దిగుబడులు సాధించవచ్చునని పాలెం వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ వాణిశ్రీ అన్నారు మంగళవారం మండల పరిధిలోని బొప్పల్లి గ్రామాన్ని వ్యవసాయ రంగంలో అభివృద్ధి చేయడానికి గ్రామ దత్తత కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని భౌగోళిక పరిస్థితులు, పంటల సరళి, నీటిపారుదల వసతులు, సామాజిక ఆర్థిక స్థితిగతులు, వ్యవసాయ రంగంలో ఎదుర్కొని సమస్యలు, జనాభా వివరాలను రైతులను అడిగి తెలుసుకొని గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధించాలంటే పంటల వారీగా వివిధ నూతన వంగడాల గురించి రైతులకు సూచించారు. ఈ సందర్భంగా కీటక శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ శంకర్ మాట్లాడుతూ వానాకాలంలో వచ్చే కీటకాలు తెగుళ్ల వాటి నివారణ పై రైతులకు అవగాహన కల్పించారు రైతులు ఎప్పటికప్పుడు ఆధునిక పద్ధతులను వాడుతూ అధిక దిగుబడులు సాధించాలని అందుకు తమ వంతు నైపుణ్య విధానాన్ని అందించనున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్ వాణిశ్రీ తో పాటు డాక్టర్ శంకర్ డాక్టర్ కే శ్రీధర్ డాక్టర్ పి అర్చన ఏ శ్రీరామ్ మండల వ్యవసాయ అధికారి ఎస్ సందీప్ కుమార్ రెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## దుస్తులు, పుస్తకాలు పంపిణీ




నవతెలంగాణ- ధరూర్

ధరూర్ మండల కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాల హరిజన్ చెర్రీ పాఠశాల నందు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని,విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాలను ఎస్ఎంసీ చైర్మన్ సుజాతమ్మ తో కలిసి పాఠశాల హెచ్ఎం రేవతి పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషోర్ చంద్ర, విద్యార్థులు ఉన్నారు..ఈ సందర్భంగా హెచ్ఎం రేవతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు ఉచితంగా దుస్తులు, పుస్తకాలు, మధ్యాహ్నం భోజనం అందిస్తుందని, ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు...

## సీఎం కేసీఆర్ ప్రత్యేక ధన్యవాదాలు..

నవతెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం తన అభ్యర్థన మేరకు ప్రత్యేక అభివృద్ధి నిధుల నుంచి 50 కోట్ల 40 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోనీ అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం - 30 కోట్లు రూపాయలు మంజూరు అన్ని మండల కేంద్రాల్లో సీసీ రోడ్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం - 5 కోట్లు రూపాయలు మంజూరు. నాగర్ కర్నూల్ పట్టణంలో ఈద్గా షాదిఖాన నిర్మాణం కోసం - 3 కోట్ల 50 లక్షల రూపాయలు నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలో సీసీ రోడ్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం - 10 కోట్లు రూపాయలు మంజూరు. మమ్మాయిపల్లి నుండి వడ్డెర కాలనీ వరకు కొత్తగా బీటీ రోడ్డు నిర్మాణానికి 1 కోటి 90 లక్షల రూపాయలు మంజూరు..శుక్రవారం సాయంత్రం సీఎం కేసీఆర్ గారిని ప్రత్యేకంగా కలిసి విన్నవించడంతో వెంటనే స్పందించిన సీఎం గారు 50 కోట్ల 40 లక్షల నిధులు మంజూరు చేస్తూ జీవో నెంబర్ 244 విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినారు, అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసినందుకు నియోజకవర్గ ప్రజల తరఫున సీఎం కేసీఆర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నూతన ఎస్సై రాజు యాదవ్ కు సన్మానం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

ఇటీవలనూతనంగా ఎస్సై రాజు యాదవ్ పదవి బాధ్యతలు చేపట్టగా శనివారం మండల వికలాంగుల అధ్యక్షుడు అంజి, నాగర్ కర్నూల్ జిల్లా వర్కింగ్ అధ్యక్షులు ఆకారం రాజు, ఆదిరాల గ్రామ అధ్యక్షులు బాలచంద్రయ్య, రాము, గౌరవ అధ్యక్షులు గండు వెంకటయ్య, గువ్వల రాము, మందపురం జగన్ ఎస్సై రాజు యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు.

## ఘనంగా పాఠశాలలో మాక్ పోలింగ్

నవ తెలంగాణ- ఊట్కూర్

మండల పరిధిలోని పెద్దజట్రం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే సంద ర్భంగా మాక్ పోలింగ్ నిర్వహించారు. ఇందులో విజేతగా నవ్యశ్రీ పదవ తరగతి 52 ఓట్లతో విజేతగా గెలుపొందారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి , ఉపాధ్యాయుల బృందం సీతారాములు, బస్వరాజ్, అనిల్ కుమార్, శ్రీను, అశోక్, శంకర్, పవర్, అరుణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల విద్యాభివృద్ధి ప్రధాత సీఎం కేసీఆర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

శనివారం జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాలలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ.. దేశంలో బీసీల సమగ్ర విద్యాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మరో 17 గురుకుల డిగ్రీ కళాశాలలను ప్రకటించి బీసీల పైన ఉన్న ప్రేమను సీఎం కేసీఆర్ మరోసారి చాటుకున్నారన్నారు. రాష్ట్రంలో మొత్తం బిసి డిగ్రీ గురుకుల కాలేజీలు 33 కు చేరుకున్నాయి అని అన్నారు. కెసిఆర్ గారి సంకల్పం వల్లనే గురుకులాలు 19 నుండి 327 పెరిగాయన్నారు. వెనకబడిన వర్గాల జీవితాలలో విద్యా ద్వారానే సమూల మార్పులు వస్తాయని అన్నారు. దాదాపు మొత్తం బీసీ గురుకులలో 1,82,440 విద్యార్థులు ఉచితంగా నాన్యమైన విద్య అందుతుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అంటే రాష్ట్రం ఏర్పడిన తర్వాత 1000 కి పైగా గురుకులలాలను తీసుకొచ్చినటువంటి ఘనత సీఎం కేసీఆర్ గారిది అని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు విద్య కార్పొరేట్ స్థాయిలో అందించాలనే సంకల్పంతో ఈరోజు విద్యాభివృద్ధికి బంగారు బాట లేస్తున్నటువంటి ముఖ్యమంత్రికి ప్రత్యేకమైనటువంటి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు, విద్యార్థులు కిరణ్, ప్రవీణ్, చంద్రబాబు, మార్కండేయ, మద్దిలేటి, లక్ష్మి, సంధ్య, స్వాతి, శిరీష, విజయ్, మౌనిక పాల్గొన్నారు




## జాయింట్ కలెక్టర్ కు సమ్మె నోటీ సు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు, మల్టీ పర్పస్ విధానం రద్దు చేసి పర్మినెంట్ చెయ్యాలని జాయింట్ కలెక్టరుకు సమ్మె నోటీసు అందజేశారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శనివారం గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు మరియు మల్టీ పర్పస్ విధానం రద్దు ఉద్యోగ భద్రత ప్రమాద ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని ఐ ఎఫ్ టి యు, సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపి జాయింట్ కలెక్టర్, డిపిఓ కు సమ్మె నోటీసులు అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి వివి నరసింహ ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ ఇప్పటికే గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం జేఏసీగా ఏర్పడి దఫా దఫాలుగా నిరసన కార్యక్రమాలు తెలుపుతూ జూన్ 6వ తేదీన పంచాయతీరాజ్ కమిషనర్ కు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజా ప్రతినిధుల దృష్టి కి కూడా తీసుకెళ్లడం జరిగిందని ఇప్పటివరకు సమస్యల పరిష్కారం కొరకు సక్రమంగా కృషి చేయడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మిక ఉద్యోగ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని లేనియెడల జులై 6 నుండి జిల్లాలో ఉన్నటువంటి అన్ని రకాల పనులు చేసే పారిశుద్ధ కార్మికులందరూ సమ్మెలోకి వెళ్తారని దీని ప్రభుత్వం గమనంలో ఉంచుకోవాలని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే కార్మిక వర్గం సమ్మె పూను కుంటారని ఈ సమ్మె ప్రధానమైన 14 డిమాండ్లపై జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు డ్యామ్ అంజి తిమ్మప్ప పాల్గొన్నారు.

## సంఘం అంటే రాజకీయ పదవి కాదు,సామాజిక బాధ్యత

- టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బావండ్ల వెంకటేష్

నవతెలంగాణ- కందనూలు

సంఘం అంటే రాజకీయ పదవి కాదని,అదొక సామాజిక బాధ్యతని టీఎన్జీవోస్ యూనియన్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బావండ్ల వెంకటేష్ అన్నారు.హైదరాబాద్ లోని టీఎన్జీవోస్ కేంద్ర సంఘ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్ అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు భావండ్ల వెంకటేష్ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఒక డీఏ మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి,రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్,మారం జగదీష్ లకు టీఎన్జీవోస్ నాగర్ కర్నూల్ జిల్లా పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్నరెండు డీ ఏ లు , పీఆర్సీ ,ఐ ఆర్ ,ఇప్పించాలని తెలిపారు.ఉద్యోగుల హెల్త్ కార్డుల జారీ విషయంలో కూడా చొరవ చూపాలని పేర్కొన్నారు.జిల్లాలలో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను తక్షణమే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే విఆర్ఏ లకు తక్షణమే పోస్టింగ్ లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరినారు . పంచాయతీ సెక్రెటరీలను రెగ్యూలర్ చేయాలనీ కోరినారు .. ఎమ్ జీ ఎన్ ఆర్ ఈ జీ ఎస్ ఉద్యోగులకు పే స్కేల్ ఇప్పించాలని కోరినారు ఎన్నికలకు ముందు సీ పి ఎస్ ఉద్యోగులకు ఓ పి ఎస్ అమలు చేసేలా ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరినారు .వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ట్రాన్సఫర్ లు ప్రమోషన్ లు ,తక్షణమే చేపట్టాలని 317 జీ ఓ లో దూర ప్రాంతాలకు బదిలీ ఐన ఉద్యోగులను తిరిగి సొంత జిల్లా లలో పోస్టింగ్ పొందే విధంగా వెసులుబాటు కల్పించాలని కోరినారు ఐ డి ఓ సి లో టీ ఎన్ జీ ఓ లకు కార్యాలయం ఏర్పాటు చేసేవిధంగా చీఫ్ సెక్రెటరీ ద్వారా జిల్లా కలెక్టర్ లకు ఆదేశాలు ఇప్పించాలని కోరినారు ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి ఎండి షర్ఫుద్దీన్ పాల్గొన్నారు .

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ - కృష్ణ

కృష్ణా మండలంలోని తంగడిగి గ్రామంలో శనివారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మక్తల్ నియోజకవర్గ కన్వీనర్ జీ కర్రెప్ప, ఉపాధ్యక్షులు బోడి తేజ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు, అధ్యక్షునిగా తిప్పన్న, అధికార ప్రతినిధిగా మారుతి, ఉపాధ్యక్షుడిగా లంకేష్, ప్రధాన కార్యదర్శిగా కంప్లి రాచప్ప, కార్యదర్శి పరమయ్య, కోశాధికారి శ్రీకాంత్, ప్రచార కార్యదర్శి ఆనంద్, కార్యవర్గ సభ్యులు మ్యత్రి నాగప్ప, చెట్టి సూర్య భద్ర, తిప్పయ్య, హనుమంతు, జంబు, రాజు, బాబు మర్లింగాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఓటమితోను గుణపాఠం నేర్చుకోవాలి

- ఆల్ ఇండియా ఐఏఎస్
- 3వ ర్యాంకర్ ఉమాహారతి



నవ తెలంగాణ ఊట్కూర్

విద్యార్థులు ఓటమితోనూ గుణపాఠాలను నేర్చుకుని లక్ష్యం కోసం ఇష్టంతో కష్టపడి సాధించాలని ఆలిండియా ఐఏఎస్ మూడో ర్యాంకర్ ఉమాహారతి అన్నారు శనివారం మండల పరిధిలోని చిన్నపొర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులతో సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ప్రేరణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ లక్ష్యాన్ని చేరుకునే మార్గంలో అనేక అవరోధాలు ఎదురవుతూ ఉంటాయని వాటికి భయపడి వెనకడుగు వేయరాదని విద్యార్థులకు సూచించారు.విజయం కోసం చేసే ప్రయత్నంలో ఓటములు కూడా ఎదురవుతూ ఉంటాయని వాటితో మనం గుణపాటాలు నేర్చుకొని అంతకంటే రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగాలన్నారు బాలికలు విద్యాభ్యాసంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారని అయినా వారందరూ గెలుపులో ముందు ఉంటారని సూచించారు. ఉపాధ్యాయ బృందంతో పాఠశాల ప్రగతిని గురించి, విద్యార్థుల నేపథ్యాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల తరగతి గదులను మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు పరిశీలించి తగు సూచనలు సలహాలు తెలియజేశారు. జిసిడిఓ పద్మా నళిని మాట్లాడుతూ విద్యార్థులు తెలియని విషయాలను ప్రశ్నించి పూర్తిగా తెలుసుకోవటం ద్వారా అపారమైన జ్ఞానాన్ని సంపాదించవచ్చని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులతో ముఖాముఖి పాఠశాల విద్యార్థులు అడిగిన విభిన్నమైన అనేక ప్రశ్నలకు చక్కని సమాధానాలను చెబుతూ విద్యార్థులకు ఉన్న సందేహాలను తీర్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉమా హరతి, పద్మానళినీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం నరసింహ, కృష్ణమ్మ, భాస్కర్, శ్రీధర్, శ్రీకాంత్, జగదీష్, గీతా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కేవైసీ తప్పనిసరి

నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూలు జిల్లా పరిసర ప్రాంతాల రైతులకు ముఖ్య గమనిక గా రైతు సోదరులందరికీ కూడా పీఎం కిసాన్ 13వ విడత డబ్బులు వారి యొక్క ఖాతాల్లో జమ చేయుటకు ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాల్సిందిగా , గ్రామాల వారిగా ఈకేవైసీ చేసుకోనటువంటి రైతులు యొక్క వివరాలు వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర పొంది వారు సూచించినట్లుగా వెంటనే ఈ కేవైసీ చేయించుకోవాల్సిందిగా వ్యవసాయ అధికారిని నర్మదా ఒక ప్రకటనలో తెలిపారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర డిగ్రీ గురుకుల మంజూరు పట్ల హర్షం

- జెడ్పీటీసి పద్మ వెంకటేశ్వర రెడ్డి
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు

నవతెలంగణ- ధరూర్

గద్వాల నియోజకవర్గ పరిధిలోని ధరూర్ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర డిగ్రీ గురుకుల కళాశాల మంజూరు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జి.ఓ విడుదల చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, మంత్రి గంగుల కమలాకర్,గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ధరూర్ మండల ప్రజానీకం,ప్రజాప్రతినిధుల తరపున ధరూర్ మండల జెడ్పీటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుచున్నాను.. ఈ విద్యా సంవత్సరం తరగతులు



ప్రారంభమయ్యే చర్యలు తీసుకుంటున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఈ ప్రాంత విద్యార్థులు,ప్రజల చిరకాల కోరిక ను తీర్చిన ఎమ్మెల్యే కు మండల ప్రజలు, జిల్లా ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## శాంతి భద్రతల పరిరక్షణ కోసమే ' పోలీసులు'

- జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పరేడ్ గ్రౌండ్లో అర్ముడు రిజర్వ్ పోలీసులు,
- నారాయణపేట సర్కిల్ స్టాఫ్



నవతెలంగాణ -నారాయణపేట

జిల్లా లోని పోలీసులకు సర్కిల్ ఆఫీస్ లలో వీక్లీ పరేడ్ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు అడిషనల్ ఎస్పీ కే.నాగేంద్రుడు హాజరై సిబ్బంది చేసిన పరేడ్ ను, ఫుట్ డ్రిల్, వెపన్ డ్రిల్ ప్రదర్శనను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరేడ్ పై ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సలహాలు సూచనలు సలహాలు చేశారు. ప్రతి ఒక్కరి యూనిఫామ్ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండాలని, అలాగే పోలీసులు విధులు నిర్వర్తించే సమయంలో మంచి క్రమశిక్షణ, సమయపాలన కలిగి ఉండాలని సూచించారు. పరేడ్ కి సంబంధించిన ఫోటోలను, డిటైల్స్ ను టీఎస్ కాప్ ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైనదని మారుతున్న పరిస్థితుల క్రమంలో పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల హక్కులను కాపాడుతూనే పోలీస్ శాఖ ప్రతిష్ట, ప్రజల్లో పోలీసుల పట్ల ఉన్న గౌరవం దిగజారకుండా చూడాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి సిబ్బందిపై ఉన్నదని తెలిపారు. పోలీసులకు వీక్లీ పరేడ్ నిర్వహించడం వల్ల మంచి క్రమశిక్షణ, శారీరకంగా మానసికంగా ధృఢంగా ఉంటారని ప్రతి రోజు తాను నిర్వహించే విధుల గురించి మననం చేసుకోవడం జరుగుతుంది అని, పోలీసులు ఉపయోగించే ఆయుధాల గురించి పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల యొక్క ధన,మాన, ప్రాణాల రక్షణ కొరకు, శాంతి భద్రతలు పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ సంసిద్ధంగా ఉండాలని విధులు నిర్వహించే సమయంలో అప్రమత్తంగా ఉంటు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు. పరేడ్ నిర్వహించడం వల్ల శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉంటారని ప్రతిరోజు తాను నిర్వహించే విధుల గురించి తెలుసుకోవడం జరుగుతుందని ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు సమయం దొరికినప్పుడు సిబ్బంది, అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యమని మంచి శక్తిసామర్థ్యాలతో అనారోగ్యానికి గురికాకుండా విధులు నిర్వర్తించడానికి మంచి అవకాశం ఉంటుందని ఫిట్నెస్ ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. రెగ్యులర్గా హెల్త్ చెకప్ చేయించుకోవాలన్నారు. వ్యాయామాన్ని నిత్యజీవితంలోనూ భాగం చేసుకోవాలని తెలిపారు. ఈ వీక్లీ పరేడ్ కార్యక్రమంలో ఆర్ఐ లు డేవిడ్ విజయ్ కుమార్, కృష్ణయ్య, ఆర్ఎస్ఐ ఇందిర, శివ శంకర్, పోలీస్ సిబ్బంది మొదలవారు పాల్గొన్నారు.

# నీ పాడే కడతాం పాడి కౌశిక్ రెడ్డి

నవతెలంగాణ- బిజినేపల్లి

తెలుగోళ్ళ మత్స్యకారుల ముధిరాజు జాతిని అత్యంత నీచంగా తిట్టిన పాడి కౌశిక్ రెడ్డి మాటలను మత్స్యకారుల ముధిరాజు లు తీవ్రంగా ఖండిస్తుంది. మన జాతి జర్నలిస్టును కిడ్నాప్ చేయడమే కాకుండా అత్యంత నీచంగా మన జాతిని తిట్టడం మనమందరం ఖండించాల్సిన విషయం. మత్స్యకారుల జాతి వేల సంవత్సరాలుగా వాగుల్లో ,చెరువుల్లో, నదుల్లో, సముద్రాల్లో ప్రాణాలకు తెగించి చేపలను పట్టి, మంచి విటమిన్ ఆహారాన్ని ఈ సమాజానికి అందించిన జాతి. చెట్లను పెంచి, పెద్ద చేసి, ప్రాణాలకు తెగించి చెట్లు ఎక్కి, కొనకొమ్మల్లో ఉన్న పండును కూడా జాగ్రత్తగా తెంపి ఈ సమాజానికి ఆహారంగా అందించిన జాతి. అడవుల్లో ఉన్న పండ్లను ఈ సమాజానికి ఆహారంగా ఇచ్చిన జాతి. వేల సంవత్సరాలుగా ఈ సమాజానికి మంచి ఆహారాన్ని అందించి ఈ సమాజాన్ని



బ్రతికించినటువంటి జాతి. మత్స్యకారుల తెలుగోళ్ళ జాతి ఏనాడు తన స్వార్థాన్ని ఉన్నతిని చూసుకోలేదు. ఈ సమాజంలో అధిక సంఖ్యలో ఉన్నాఅత్యధిక పేదరికంతోనే బతుకుతున్నాం. డబ్బుకు పేదలమైనా ఆత్మాభిమానం, ఆత్మవిశ్వాసం,పట్టుదల మాత్రం నిండా ఉన్న జాతి. అన్నం లేకపోయినా ఆకలితో అలమటించినా గాని ముక్కెడు బువ్వ కొరకు ఎవరిని ప్రాధేయపడని అత్యంత ఆత్మాభిమానం గల జాతి. ఇలాంటి ఒక గొప్ప జాతిని పాడి కౌశిక్ రెడ్డి అత్యంత నీచంగా తిట్టడాన్ని బిజినపల్లి మండల మత్స్యకారుల సంఘం తీవ్రంగా ఖండిస్తున్నది.పాడి కౌశిక్ రెడ్డి నీకు పాడే కట్టాల్సి వస్తుంది జాగ్రత్త. తెనుగోళ్ళ జాతికి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తునాం లేని చో నాగర్ కర్నూలు జిల్లా లో విస్తృతంగా ఆందోళనలు చేపడుతామని ప్రభుత్వాని కూడా డిమాండ్ చేశారు ఇ కార్యక్రమములో బిజినపల్లి మండల మత్స్యకారుల సంఘం అధ్యక్షులు తుమ్మల అల్లోజి.మరియు మండల మత్స్యకారుల సంఘం ప్రధాన కార్యదర్శి మసుకూరి.బంగారయ్య మరియు మండల మత్స్యకారుల సంఘం సలహాదారులు.ఉపనమోని.బొండయ్య బోల.కృష్ణయ్య.గుడ్లనర్వ కాశన్న. మండల మత్స్యకారుల సంఘం అధ్యక్షులు పి.నరిసింహ. బాలస్వామి.మహాదేవునిపేట మార్కోండయ్య.సత్యం ఆర్ వెంకటేష్ కారు కొండ.శ్రీకాంత్.వెల్గొండ.కంపిల లక్ష్మయ్య.మెట్టు.శాంతయ్య.బి.ఆంజనేయులు పాల్గొన్నారు.